Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 50 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 16-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

## ఏఐసీసీలో మార్పులు చేర్పులకు కసరత్తు..!



### ◆ ప్రియాంకకు కీలక పదవి..?

**న్యూఢిల్లీ : వరుస ఓటములతో కాంగ్రెస్ శ్రేణులు ఢీలాపడుతున్నారు. మొన్నటికి మొన్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ ఒక్కటంటే ఒక్కస్థానంలోనూ గెలవలేకపోయింది. ఢిల్లీలో హ్యాట్రిక్ జీరో స్థానాలతో ఆ పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశకు గురైయ్యారు. ఈ నేపథ్యంలో మరికొన్ని మాసాల్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు మంచుకొస్తున్నాయి. 2026లో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీలో కీలక మార్పులు చేర్పులకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. వరుస ఓటములతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ.. ఆత్మపరిశీలన మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఏఐసీసీ నాయకత్వంలో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి నెలాఖరు నాటికి నాయకత్వ మార్పులను ప్రకటించేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కసరత్తు చేస్తున్నారు.**

మార్పుల్లో భాగంగా వాయనాడ్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రాకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు సాధించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం.. పూర్వవైభవం దిశగా దూసుకెళ్తున్నామని భావించింది. కానీ ఆ విజయానికి ఇండి కూటమిలో 30కి పైగా పార్టీల బలం తోడైందని గ్రహించలేకపోయింది. ఆ వెంటనే జరిగిన కొన్ని రాష్ట్రాల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేసిన జమ్ము-కాశ్మీర్, జారండ్ రాష్ట్రాల్లో విజయం సాధించగా.. ఒంటరిగా పోటీ చేసిన హర్యానాలో చతికిలపడింది. మహారాష్ట్రలో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేసినప్పటికీ ప్రత్యర్థి కూటమిని ఎదుర్కోలేకపోయింది. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఒంటరి పోరుతో కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. 2015 నుంచి ఢిల్లీలో జరిగిన వరుస మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతాయే తెరవలేక పోయింది. నిలకడగా పేలవమైన ప్రదర్శన చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ మార్పు అవసరమని అగ్రనేతలు భావిస్తున్నారు. మరికొన్ని మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది(2026) అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసేందుకు ఏఐసీసీలో కీలక మార్పులు, చేర్పుల అత్యవసరం కావడంతో ఆ దిశగా కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే మధ్య అనేక రౌండ్ల సమావేశాలు జరిగాయి. కొన్ని సమావేశాల్లో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు.

**వేణుగోపాల్ బాధ్యతల వికేంద్రీకరణ**

కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో "ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (%ూ×జజ%)" అధ్యక్షుడి తర్వాత అత్యంత శక్తివంతమైన పదవి ఏదైనా ఉందంటే అది సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి పదవే. ప్రస్తుతం కేసీ వేణుగోపాల్ ఆ బాధ్యతలు నెరవేర్చుతున్నారు. అలాగే పొలిటికల్ అఫైర్స్ కమిటీ (%ూూజ%)కి కూడా చైర్మన్‌గా ఉన్నారు. ఈ రెండింటిలో ఒక బాధ్యతను మరొకరికి అప్పగించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. అయితే, కేరళ కాంగ్రెస్ ఎన్నికల బాధ్యతలు చేపట్టే వరకు ఆయన తన పదవిలో కొనసాగవచ్చని తెలిసింది.

**తెలంగాణ ఇంఛార్జ్ మార్పు..?**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పదవుల్లోకి మరో నలుగురు లేదా ఐదుగురిని కొత్తగా తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో ఇప్పటికే ప్రధాన కార్యదర్శులుగా ఉన్నవారిలో కొందరిని తొలగించే అవకాశం కూడా లేకపోలేదు. వారి పనితీరు ఆధారంగా ఈ మార్పులు, చేర్పులు ఉంటాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు వివిధ రాష్ట్రాలకు ఇంచార్జులుగా వ్యవహరిస్తుంటారన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణతో పాటు బిహార్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్,

మిగతా 2లో

## ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

◆ ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

◆ హౌజింగ్, రెవెన్యూ, ఐఅండ్‌పీఆర్ అధికారుల డిప్యూటీ సీఎం సమీక్ష



**హైదరాబాద్:** పేదల సొంతింటి కల నిజం చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం సకల్పం పూర్తిస్థాయిలో నెరనెర్చే దాకా వెనక్కి తగ్గేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని హౌజింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచే ఈ ప్రతిష్టాత్మక పథకానికి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ, హౌసింగ్, ఐఅండ్‌పీఆర్ ఉన్నతాధికారులతో 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించుకోవడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఔటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి

మిగతా 2లో



## బిసిల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించదు

**- బండి సంజయ్**

**హైదరాబాద్:** ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో శనివారం టూరిజం ప్లాజాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రిజర్వేషన్లు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమన్న బండి సంజయ్ ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ధ్వజమెత్తారు. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసునని వ్యాఖ్యానించారు. పది శాతం ఉన్న ముస్లింలను బీసీల్లో కలిపితే కేంద్రం

మిగతా 2లో

## ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించండి : మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వర్తించని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. సచివాలయంలో శనివారం రెవిన్యూ, హౌసింగ్, సమాచారశాఖ ఉన్నత అధికారులతో 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాడానికి ఈ ఏడాది ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో ప్రారంభించడానికి

మిగతా 2లో

## రాష్ట్రంలో నీటి సంక్షోభం నెలకొంది : హరీశ్ రావు



**హైదరాబాద్:** రాష్ట్రంలో భూగర్భజలాల గణనీయంగా తగ్గుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు గ్రామాల్లో బిందెలు పట్టుకుని తిరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని భూగర్భజలాల సంరక్షణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిపిందని, ప్రస్తుత ఏడాది కాంగ్రెస్ పాలనలో నీటి ప్రణాళికల నిర్వహణలో పూర్తిగా వైఫల్యానికి గురవుతున్నాయి ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలన తెలంగాణను నీటి సంక్షోభం వైపు నెట్టింది, బలమైన నీటిపారుదల వ్యవస్థను ప్రభుత్వ నిర్లక్ష్యంతో పతనం అవుతోంది, రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి పరిరక్షణ చర్యలు తీసుకోకపోతే రాబోయే నెలల్లో రాష్ట్రం మరింత తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోవాల్సి

మిగతా 2లో

## అప్పుల పాలైన అన్నదాతలపై ఎందుకింత కక్ష:కెటిఆర్



**హైదరాబాద్:** రాష్ట్రంలో అప్పులపాలైన అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కె.టి.రామారావు ఆరోపించారు. రైతుల పట్ల అధికారులు వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై శనివారం ఆయన ఎక్స్‌లో స్పందించారు. నిన్న గేటు, నేడు స్టార్టర్లు, రేపు పెస్తెలతాళ్లా ? రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత కోపం అంటూ ఎక్స్‌లో ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. తెలంగాణ ఆడబిడ్డలారా.

ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం అంటూ హెచ్చరించారు. ప్రభుత్వానికి సాగు నీళ్లిచ్చే సోయి లేదు, పంటలు ఎండుతున్నా పట్టింపు లేదు కానీ, రైతన్నలు కష్టాల్లో ఉంటే వారిని వేధింపులకు గురిచేయడం ఏమాత్రం న్యాయం కాదన్నారు. తమ ప్రభుత్వం రద్దు చేసిన నీటితీరువాను ఐదేళ్ల తరువాత ఇప్పుడు వసూళ్లకు తెగబడతారా ? రైతులంటే కాంగ్రెస్‌కు

మిగతా 2లో



## మహారాష్ట్రలో లవ్ జిహాద్‌పై కమిటీ

**ముంబై :** ప్రేమ (లవ్‌జిహాద్) పేరుతో సాగుతున్న మతమార్పిడులను అడ్డుకోవడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిటీ వేసింది. మహారాష్ట్ర డీజీపీ సంజయ్ వర్మ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. బలవంతపు మతమార్పిడులకు సంబంధించిన సంఘటనలకు అడ్డుకోవడానికి వేర్వేరు రాష్ట్రాల్లో అమలులో ఉన్న చట్టాలను, న్యాయపరంగా ఉన్న అవకాశాలను ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి తెలియజేస్తుంది. ఈ కమిటీలో మహిళ,శిశు సంక్షేమ,మైనార్టీ వ్యవహారాలు, శాసన, న్యాయ వ్యవహారాలు, సామాజిక న్యాయం, విభాగాలకు చెందిన సెక్రటరీలు, హోమ్‌శాఖ డిప్యూటీ సెక్రటరీలు ఉంటారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర మంత్రి, సీనియర్ బీజేపీ

మిగతా 2లో

## కెసిఆర్ సైన్యాన్ని ఎవరూ కట్టడి చేయలేరు : ఎంఎల్‌సి కవిత



**హైదరాబాద్:** రాష్ట్రంలో పలు జిల్లాలో ఏ కారణం లేకుండానే తమ పార్టీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి ఖమ్మం జిల్లా జైలుకు పంపించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ నాయకుడు, డిసిసిబి డైరెక్టర్ లక్కినేని సురేందర్‌ను శనివారం ఖమ్మం జైలులో ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. అక్రమ కేసులతో కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, కానీ కెసిఆర్‌ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికీ సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కొందరిని అరెస్ట్ చేస్తే కెసిఆర్‌ను అడ్డుకున్నట్టుగా కాంగ్రెస్ నేతలు భ్రమపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు,

మిగతా 2లో

# ఏఐసీసీలో మార్పులు చేర్పులకు కసరత్తు..!

అస్సాం రాష్ట్రాల ఇంచార్జుల మార్పులు కూడా ఉంటాయని ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే మరో 8 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను కూడా మార్చేందుకు కసరత్తు జరుగుతోంది. అధ్యక్ష మార్పు జరిగే రాష్ట్రాల్లో ఒడిశా, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తమిళనాడు తదితర రాష్ట్రాలున్నాయి. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్‌ను అస్సాంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించనున్నట్టు తెలిసింది. కర్ణాటకలో కూడా డీకే శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వీటిలో పార్టీ అధ్యక్ష బాధ్యతల్ని మరొకరికి అప్పగించవచ్చు. జార్ండ్ ఇన్‌ఛార్జ్ గులాం అహ్మద్ మీర్‌ను ఆయన సొంత రాష్ట్రం జమ్మూ కాశ్మీర్‌కు పంపించే అవకాశాలున్నాయి.

**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా గిడుగు రుద్రరాజు?**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (%ూూజజ%) అధ్యక్షుడిగా వైఎస్ షర్మిల కంటే ముందు పనిచేసిన గిడుగు రుద్రరాజును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా తీసుకునే అవకాశం ఉంది. ఆయన ఇది వరకు ఏఐసీసీ కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కో-ఇంచార్జి బాధ్యతల్ని నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగంలో ఉన్న రుద్రరాజును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా తీసుకుని ఏదో ఒక రాష్ట్ర బాధ్యతల్ని అప్పగిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రియాంక గాంధీ వాద్రాకు కీలక పదవి?**

అలాగే వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పార్టీలో ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ ఇంచార్జిగా వ్యవహరించిన ఆమెకు ప్రస్తుతం ఏ బాధ్యతలూ లేవు. ఈ పరిస్థితుల్లో ప్రియాంకకు మార్పులు, చేర్పుల్లో భాగంగా కీలక బాధ్యతలు అప్పగిస్తారని విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఏదైనా ఒక రాష్ట్ర ఇంచార్జిగా లేదా ఎన్నికల నిర్వహణ / ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్టు పార్టీ నేతలు ఊహిస్తున్నారు. అటు పార్టీ హైకమాండ్‌కు సన్నిహితులుగా భావిస్తున్న బీకే హరిప్రసాద్, సచిన్ రావు, మీనాక్షి నటరాజన్, బీవీ శ్రీనివాస్, పర్గత్ సింగ్, అజయ్ కుమార్ లల్లు, హరీష్ చౌదరి, జిగ్నేష్ మేవాని, కృష్ణ అలవారు, మహ్మద్ జావేద్, అభిషేక్ దత్, ప్రకాష్ జోషి, గణేష్ గొడియాల్ వంటి అనేక మంది నాయకులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించవచ్చని తెలుస్తోంది. అలాగే రణదీప్ సింగ్ సుర్జేవాలా, భూపేశ్ భగేల్, టీఎస్ సింగ్ దేవ్, భన్వర్ జితేంద్ర సింగ్ లేదా అశోక్ గెహ్లాట్ కూడా పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. ఏఐసీసీ కమ్యూనికేషన్స్ విభాగం సెక్రటరీ జనరల్ జైరామ్ రమేష్ స్థానంలో మరొకరిని నియమించాలని కూడా పార్టీ భావిస్తోంది. అయితే సీనియారిటీ పరంగా ఆయనకు మరో ప్రత్యామ్నాయాన్ని హైకమాండ్ ఇప్పటి వరకు గుర్తించలేకపోయింది. దీంతో మరికొన్నాళ్లు ఆయన్ను ఈ బాధ్యతల్లో కొనసాగించవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

ప్రజల కోసం శాటిలైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, కావాల్సిన భూమి కొరకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించి భూమిని సేకరించుకోవాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఫోర్త్ సిటీ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం నోవాటేల్‌లో జరిగిన 'తెలంగాణ బిల్డర్స్ గ్రీన్ సమ్మిట్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫోర్త్ సిటీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ అని, ప్రపంచ కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చి దిద్దుతామన్నారు. నెట్ జీరో సిటీ నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుందని వివరించారు. భావితరాలకు ఎంతో మేలు జరిగేలా.. రానున్న యాభై ఏళ్ళ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాస్తామని వెల్లడించారు. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను ముందుకు నడిపిస్తామంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించి అభివృద్ధికి పునాదులు వేస్తున్నామని తెలిపారు. బిల్డర్స్, డెవలపర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తోందని, వారు సంపద సృష్టికర్తలు.. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

**గ్రీన్ సిటీ ఆవిష్కరణకు ప్రోత్సాహకాలు**

హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఢిల్లీ ప్రజలు స్థానికంగా ఉండడం కష్టంగా ఉంది, ఒక సీజన్‌లో పౌరులు అక్కడి నుండి వలస వెళ్ళవలసి వస్తుంది. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. హైదరాబాద్ నగరంలోని డీజిల్ వాహనాలను దశలవారీ ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని కోల్పోయి రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించేందుకు కూడా వెనుకాడ లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

**పెట్టుబడులు రాబట్టేందుకు కొన్ని కోణాల్లో చర్యలు**

హైదరాబాద్ చుట్టు పక్కల పెట్టుబడులకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని వివరించారు. 2029-30 కి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ పాలసీలో స్పష్టం చేశామని, 35 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపించేందుకు కేవలం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికి ఒక ఏడాదిలో పదివేల కోట్లు- కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం హైదరాబాదును ఉన్నత స్థానానికి తీసుకువెళ్లిందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# బిసిల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించదు

ఒప్పుకోదని అన్నారు. బీసీలను 51 శాతం నుంచి 46 శాతానికి తగ్గించారని ఆయన మండిపడ్డారు. ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వమే మద్దతు ఇస్తోందని ఆరోపించారు. హిందువుల జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి చూపిస్తున్నారని బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**సిఎం హోదాలో రేవంత్ ప్రధానిపై అవాకులు, చవాకులు సరికాదు**

మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? అని చెబుతూ ఈ విషయాన్ని రేవంత్ విజ్ఞతకే వదిలేస్తున్నా అన్నారు. మోదీ ముమ్మాటికీ బీసీనేనని బండి సంజయ్ పేర్కొన్నారు. 1994లోనే గుజరాత్‌లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చిందని గుర్తు చేశారు. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారని అన్నారు.

మోదీ సైతం తన తొలి కేబినెట్‌లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారని అన్నారు. అలాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారని వివరించారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇద్దరు మాత్రమే బిసిలు ఉన్నారని అన్నారు. కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చిందని, అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారని చెప్పారు.

ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది? ఆ విషయానికొస్తే రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలని అన్నారు. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్, ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని అన్నారు. ఆమె ఇటలీ దేశస్తురాలైనప్పుడు మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారని నిలదీశారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అటువంటి చర్చ చేయాలంటే టెన్ జన్ ఫథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేయాల్సి ఉంటుందని అన్నారు. రాజాసింగ్ హిందూ ధర్మం కోసం పోరాడే నాయకుడని పేర్కొన్నారు. ఆయన ధర్మ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆయన ఎప్పుడూ మా పార్టీ వారేనని చెబుతూ రాజాసింగ్‌కు అభ్యంతరాలుంటే అంతర్గతంగా మాట్లాడాలి తప్ప మీడియాకు ఎక్కడం సరికాదని హితవు పలికారు.

# ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించండి : మంత్రి కోమటిరెడ్డి

తగిన ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని అన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిపి, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహనగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఔటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాటిలైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అవసరమైన భూమి కోసం రెవెన్యూ శాఖ ప్రతిపాదనలను పంపించాలన్నారు.

గత ప్రభుత్వాలు ఎస్ఆర్ నగర్, బర్కత్‌పూర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. కాలుష్యం లేనటు వంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

సంపద్ సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్షమన్నారు. ఈ లక్షానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు.

ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి..

# ఎటు చూసినా భయానక పరిస్థితి..

**న్యూఢిల్లీ:** ఈ తొక్కిసలాటలో15 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో నలుగురు చిన్నారులు కూడా ఉన్నట్టుగా తెలిసింది. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. కానీ, మృతుల వివరాలపై రైల్వేశాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఘటనపై మాత్రం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. తొక్కిసలాటలో మరణాలు చోటుచేసుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఘోర ప్రమాదం జరిగింది. శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఉన్నట్టుండి కలకలం రేగింది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల మధ్య ఊహించని విధంగా తోపులాట జరిగింది. ఈ తొక్కిసలాటలో18 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉన్నట్టుగా తెలిసింది. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. కానీ, మృతుల వివరాలపై రైల్వేశాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. తొక్కిలాసట క్రమంలో ఢిల్లీ రైల్వే స్టేషన్ లో పరిస్థితి భయానకంగా మారింది. ప్లాట్ ఫామ్ పై ప్రయాణికులు చెల్లా చెదురుగా పడివున్న దృశ్యాలు హృదయవిధారకంగా కనిపించాయి. ఘటనపై మాత్రం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. తొక్కిసలాటలో మరణాలు చోటుచేసుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. తొక్కిసలాటలో మరణాలు చోటుచేసుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, దిల్లీ లెఫ్టినెంట్



గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అనూహ్య రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగినట్లు వెల్లడించారు.

అటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో మహా కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసినట్లు భావిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గత నెలలో ప్రారంభమైన కుంభమేళా ఈ నెల 26న ముగియనుంది. కుంభమేళా ముగింపు దగ్గరపడుతున్న క్రమంలో ప్రయాగ్ రాజ్ లో పుణ్య స్నానాల కోసం జనం తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే అటు ప్రయాగ్ రాజ్ లోనే కాకుండా ప్రయాగ్ రాజ్ కు దారి తీసే రహదారులు, రైల్వే లైన్లు, విమాన సర్వీసులు సైతం రద్దీతో కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ప్రయాగ్ రాజ్ వెళ్లేందుకు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో నెలకొన్న రద్దీ కారణంగానే ప్రయాణికుల మధ్య తోపులాట జరిగిందని సమాచారం.

## రాష్ట్రంలో నీటి సంక్షోభం

# నెలకొంది : హరీశ్ రావు

వస్తుందని హరీశ్‌రావు వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో 2013 నుంచి 2023 వరకు భూగర్భజలాలు 56 శాతం మేరకు పెరిగాయని, మిషన్ కాకతీయ ద్వారా 27వేలకుపైగా చెరువులను పునరుద్ధరించడంతో దాదాపు 15 లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని, నాడు 8.93 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని హరీశ్‌రావు వివరించారు. కానీ, కేవలం 14 నెలల కాంగ్రెస్ పాలనలోనే ఈ వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంతో రెండు మీటర్లకు పైగా భూగర్భజలాలు పడిపోయాయని, యాదాద్రి భువనగిరిలో 2.71 మీటర్ల భారీ తగ్గుదల నమోదు కాగా, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఇతర జిల్లాల్లోనూ భూగర్భజలాలు గణనీయంగా పడిపోతున్నాయన్నారు.

120 కిలోమీటర్ల పొడవున గోదావరి పూర్తిగా నీరులేకుండా ఎండిపోతుందని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ వైఫల్యం కారణంగా గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయిందని, మేడిగడ్డ బ్యారేజ్ సహా ప్రాజెక్టు నీటి భద్రతను నిలబెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన వెల్లడించారు. ప్రజలకు తాగునీటిని అందించిన మిషన్ భగీరథ ఇప్పుడు పూర్తిగా కుంటుపడిందని, ప్రజలు మళ్లీ బోర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆయన తెలిపారు.

# మహారాష్ట్రలో లవ్ జిహాద్‌పై కమిటీ

నాయకుడు మంగళ్ ప్రభాత్ లోథా, రాష్ట్రంలో లవ్ జిహాద్‌ను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల రక్షణకు, సాంస్కృతిక విలువలను కాపాడుకోడానికి ఈ కమిటీ పనిచేస్తుందని చెప్పారు. ఏక్‌నాథ్ షిండే వర్గంలో మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి విభాగానికి ఇన్‌ఛార్జిగా ఉన్నప్పుడు మతాంతర వివాహ నిఘా కమిటీని ఏర్పాటు చేయడమైందని తెలిపారు. అలాంటి సంఘటనలు నివారించడంలో చెప్పుకోదగిన చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా ముంబై, పరిసర ప్రాంతాల్లో జరిగిన ప్రేమ పేరుతో జరిగిన దారుణ హత్యల సంఘటనలను ప్రస్తావించారు. ఈ కమిటీ వేయడాన్ని విపక్షాలు తప్పుపట్టాయి. రాష్ట్రంలోని సమస్యలపై దృష్టిసారించాలని ఎన్సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు ప్రేమ , పెళ్లి అనేవి వ్యక్తిగత వ్యవహారాలని పేర్కొన్నారు. ముస్లింలను వేధించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం పైనే ప్రభుత్వం దృష్టి సారించిందని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్ఎల్ఎ అబు అజ్మీ పేర్కొన్నారు. లవ్‌జిహాద్ అనేది ఓ అపోహ మాత్రమేనని కాంగ్రెస్ ఎమ్ఎల్ఎ హుస్సేన్ దల్వాయి అన్నారు. దేశంలో ఎవరు ఏ మతాన్నైనా స్వీకరించే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పిస్తోందని గుర్తు చేశారు.

## అప్పుల పాలైన అన్నదాతలపై

# ఎందుకింత కక్ష : కెటిఆర్

అంత అలుసైపోయారా ? ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి అధికారంలోకి వచ్చాక వారికి నరకం చూపిస్తారా ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రూ.2 లక్షల రుణమాఫీ సక్కగ చేయలేదని, రైతు భరోసాకు సవాలక్ష ఆంక్షలు పెట్టి రైతన్నను సంక్షోభంలోకి నెట్టింది మీరు కాదా అని కేటీఆర్ నిలదీశారు. వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లకు తెరదీస్తామని రాష్ట్ర రైతాంగం సహించదని, సంఘటితంగా పోరాడుతుందని కేటీఆర్ హెచ్చరించారు.

# కెసిఆర్ సైన్యాన్ని ఎవరూ కట్టడి చేయలేరు : ఎంఎల్‌సి కవిత

విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని అన్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రాలేదు, రైతు బీమా రాలేదు, పింఛన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలేనని గ్రామసభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు అక్కినేని సురేందర్‌పై అక్రమ కేసు నమోదు చేసి జైలుకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు బిఆర్ఎస్ సైన్యం వారి వెంట పడుతూనే ఉంటుందని, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

అక్రమ కేసులు, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదన్నారు. అక్రమ కేసులో అరెస్ట్ అయిన లక్కినేని సురేందర్, ఇతర నాయకులకు తమ పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దు, ప్రజాక్షేత్రం లో పోరాడుతూనే ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్, మాజీ ఎంఎల్ఎలు బానోతు హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, మదన్‌లాల్, జెడ్‌పి మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేంద, ఆర్‌జెసి కృష్ణ, బొమ్మెర రామ్మూర్తి, బెల్లం ఉమ, పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణు, నిరోష తదితరులు పాల్గొన్నారు.

## సొంత అన్నను చంపిన తమ్ముడు..

# ఎంక్వయిరీలో షాకింగ్ నిజాలు..



జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన సంధ్యపోగు కిష్టన్న, తిములమ్మ దంపతులకు నలుగురు సంతానం. ఆస్తి పంపకాల విషయంలో కుటుంబంలో గత కొంతకాలంగా వివాదం నెలకొంది. మూడోవాడైన సంధ్యపోగు రమేష్, ఇతర సోదరులకు మధ్య వైరం పెరిగింది. గత సంవత్సరం రమేశ్‌పై అన్న తిమ్మప్ప, తమ్ముడు మహేశ్. హత్యాయత్నం చేశారు. విఫలం కావడంతో ఘటనపై కేసు నమోదు అయింది. ఇక ఎలాగైనా రమేష్‌ను మట్టుబెట్టాలని అతడి తల్లితండ్రులు, ఇద్దరు అన్నదమ్ములు భావించారు. ఇందుకోసం పక్కా స్కెచ్ వేశారు. మహేష్ తనకు పరిచయం ఉన్న బోయ నర్సింహులుకు విషయం చెప్పి తన అన్న రమేష్‌ను చంపితే రూ.1.50 లక్షలు ఇస్తానని ఒప్పందం చేసుకున్నారు. ఇందుకోసం మరో ఇద్దరు బండ మిది తిమ్మప్ప, బోయ నాగేంద్ర సహకారం తీసుకోవాలని భావించారు. హత్య కోసం ప్రత్యేకంగా వేట కొడవళ్ళు చేయించి రమేష్‌ను చంపాలని పథకం వేసుకున్నారు. అందులో భాగంగా పది రోజుల కిందట మహేశ్ అన్న రమేశ్‌ను వెంకటపురం స్టేజ్ నుంచి యాపదిన్నేకు వెళ్తుండగా బోలెరోతో ఢీ కొట్టి చంపుదాం అనుకున్నారు.. కానీ కుదరలేదు.

ఇక ఈ నెల 12వ తేదిన ఓ కేసు విషయమై అలంపూర్ కోర్టుకు హాజరయ్యాడు రమేష్. అక్కడ పని అయిపోగానే తాను నివాసం ఉంటున్న యాపదిన్నే గ్రామానికి తన మామ సుధాకర్‌తో కలిసి బైక్‌పై బయలుదేరాడు. ముందు నుంచే రమేష్‌ను మహేష్, బోయ నరసింహులు కారులో వెంబడిస్తూ వచ్చారు. బోయ నరసింహులు బంధువులు బండి మీద.. తిమ్మప్ప, బోయ నాగేంద్రలు బొలెరో వాహనంలో అనుసరించి అనుకున్న ప్రకారం మద్దూరు స్టేజీ దగ్గర బోలెరో వాహనంతో రమేశ్ మోటార్ సైకల్‌ను ఢీ కొట్టారు. అనంతరం రమేశ్, మామ సుధాకర్‌లు బైక్‌పై నుంచి కింద పడిపోయారు. ఇక కారులో ఉన్న మహేశ్, బోయ నరసింహులు వేట కొడవలితో రమేష్ గొంతు నరికి చంపారు. రమేష్ మామ సుధాకర్‌పై దాడి చేయడంతో ఆయన అపస్మారక స్థితిలో పడిపోయాడు. నిందితులు అదే కారులో అక్కడ నుంచి పారిపోయారు.

తీవ్ర కలకలం రేపిన ఘటనపై గద్వాల్ డీఎస్పీ వై.మొగిలయ్య స్వీయ పర్యవేక్షణలో శాంతినగర్ సీఐ టాటాబాబు ఆద్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు. %జజ% కెమెరాలు, ఇతర ఆధారాలతో నిందితులను గుర్తించారు. పరారీలో ఉన్నవారిపై నిఘా ఉంచి.. హైదరాబాద్‌కు కారులో వెళ్తుండగా జాతీయ రహదారిపై జల్లపూర్ %=ూూ% చెక్ పోస్ట్ వద్ద నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి ఒక కారు, మూడు కత్తులు, 4 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

సత్యమేవ జయతే



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం : వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** శనివారం వికారాబాద్ మున్సిపల్ లోని మద్గుల్ చిట్టెంపల్లి టేకులబీడు తాండకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చందు నాయక్ గారి కుమారుడు నేనావత్ దేవేందర్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఆకస్మికంగా కుల్కచర్ల గిరిజన బాలుర వసతి గృహంలో మరణించడం జరిగింది ఈ విషయన్ని తెలుసుకున్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్ధ సుధాకర్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని (5000) ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు

పదవ తరగతి చదువుతున్న నేనావత్ దేవేందర్ ఆకస్మిక మరణం వారి తల్లిదండ్రులతో పాటు కాంగ్రెస్ పార్టీకీ కూడా తీవ్ర ఆవేదన కలిగించిందని చందు నాయక్ గారి కుటుంబానికి అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మద్గుల్ చిట్టంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడుపల్లి. బంద య్య శ్రీనివాస్ ముదిరాజ్ వెంకటయ్య పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుభాష్ ను పరామర్శించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి.



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ మునిసిపల్ లోని గంగారం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుభాశ్ గారి కుమార్తె ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మరణించడంతో వారి కుటుంబాన్ని వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పరామర్శించారు. సుభాష్ కుమార్తె చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు ఆ భగవంతుడు మనోధైర్యం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో గంగారం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యేనాయక్ వేణుగోపాల్ రెడ్డి రాజు గౌడ్ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుడు మంచన్ పల్లి సురేష్ నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్....



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ ఆలంపల్లికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు మంచన్ పల్లి సురేష్ పరామర్శించిన అనారోగ్య కారణంతో హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి సురేష్ గారిని పరామర్శించిన వికారాబాద్ జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సురేష్ గారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని అన్నారు

### అనంతమ్మ కుటుంబాన్ని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ....



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివ రెడ్డి పేటలో రాత్రి కరెంట్ షాట్ వచ్చి ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి చాకలి అనంతమ్మ ఇంటిని పరిశీలించి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా వికారాబాద్ ఎమ్మార్వో కు సమాచార%శీ% అందించారు నష్టపరిహారం కూడా ఇస్తామని సందర్భంగా ఆయన తెలిపారు .ఈ కార్య క్రమంలో వార్డ్ మాజీ కౌన్సిలర్ మధుకర్ మురళీ వేణు గోపాల్ రెడ్డి శ్రీనివాస్ ముది రాజ్ శంకర్ తది తరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో శాతం ఉత్తీర్ణత సాధించాలి

### వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

### పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

### సింగూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణాచారి




**సంగారెడ్డి ఫిబ్రవరి 15 సత్య మేవ జయతే పుల్కల్ ప్రతినిధి :-** పుల్కల్ మండలంలోని సింగూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణాచారి మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అన్నారు. ఉన్నత పాఠశాలలో ఎక్కువ మందివిద్యార్థిని విద్యార్థులు 10 /10 జీపీఏ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు గా మేము చూస్తున్నాము ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టీచర్ను ఏర్పాటుచేసి వారి వెనుకబాటుకు గల కారణాలను విశ్లేషించి వారి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకొని విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపి వెనకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నాము అని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను నిర్వహింస్తున్నాము. విద్యార్థులకు నాణ్యమైన స్నాక్స్, ఉడకబెట్టిన శనగలు. పండ్లు. జావా లాంటివి ఇస్తున్నాము అని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకవస్తే ఆ సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణాచారి, ఉపాధ్యాయులు సూదర్శనం,దత్తురావ్, సత్యం, ప్రసాదశర్మ, ప్రహలాద్. సులోచన, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్: శ్రీనివాస్ గౌడ్





**సత్యమేవ జయతే %-% మహబూబ్‌నగర్** మహబూబ్‌నగర్: గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు. గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజక వర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రిడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్టు చెప్పారు. గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్టు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్టు తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గణేష్, కిషన్ పవర్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు సామరస్యంగా నిరవధిక సమ్మెలు కొనసాగిస్తాం....

## ఆటో ట్రాక్టర్లతో బొంతపల్లి గుమ్మడిదల నల్లవల్లి ప్యారానగర్ గ్రామాల్లో ర్యాలీల నిరసన.....









### డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు సామరస్యంగా నిరవధిక సమ్మెలు కొనసాగిస్తాం....

### ఆటో ట్రాక్టర్లతో బొంతపల్లి గుమ్మడిదల నల్లవల్లి ప్యారానగర్ గ్రామాల్లో ర్యాలీల నిరసన.....

### గ్రామాలలో మహిళలు స్వచ్ఛందంగా నిరవధిక సమ్మెకు రాణి రుద్రమదేవిలా కదంతొక్కారు..

**సత్యమేవ జయంతే – గుమ్మడిదల** డంపింగ్ యార్డ్ ఎత్తివేసేఅంతవరకు సామరస్యంగా గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వివిధ రూపాలలో నిరసనలు నిరవధిక సమ్మెలు కొనసాగిస్తామని మండల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జైపాల్ రెడ్డి సూచించారు ఈ సందర్భంగా మండల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మండలంలోని ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిలిపివేసేంతవరకు గ్రామాలలో ఎక్కడ నిరుత్సాహపడకుండా సామరస్యంగా నిరసనలు నిరవధిక సమ్మెలు నిర్వహిస్తూనే ఉంటామని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం గుమ్మడిదల ప్రాంతా రైతులను దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేసే దిశగా అడుగులు వేయాలని లేని పక్షాన పోరాటం మరింత ఉగ్రరూపం తాలుస్తామని హెచ్చరించారు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని మండల ప్రాంత రైతుల పట్ల సానుకూలంగా ఆలోచన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి డంపింగ్ యార్డ్ను ఎత్తివేసే దిశగా నివేదికలు పంపాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రస్తుతం శుక్రవారం నాటికి 11వ రోజు మైనార్టీ పిల్లలు మహిళలల్ల తో నిరవధిక సమ్మెను నిర్వహించారు మహిళలు ప్రధాన రహదారుల గుండా నిరసన వ్యక్తం చేస్తుండగా మహిళా పోలీసులు లేకుండాలేకుండా పురుష పోలీసులు మహిళల్ల మనోభావాలు దెబ్బతీసే విధంగా వివరిస్తూ పశువులను తోసినట్టు తోసేయడంతో మహిళా లోకం ఒక్కసారిగా రాణి రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాటును ముట్టడిస్తామని పోలీసులను హెచ్చరించారు లాండ్ ఆర్డర్ సమస్య వస్తుందంటూ స్థానిక ఎస్సై మహేశ్వర్ రెడ్డి మహిళలతో మాట్లాడడంతో సామరస్యంగా వెనుతిరిగారు మండల వ్యాప్తంగా ఉధృతంగా నిరసనలు వెలువడుతున్నప్పటికీ జిల్లా రెవెన్యూ ఉన్నత అధికారులు స్పందించడం లేదని మండల వ్యవసాయ రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రజల మనోభావాలను పరిగణంలోకి తీసుకొని వెంటనే డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

# కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు.





### నేను పార్టీ మారనందుకే నాపై అవినీతి ఆరోపణలు.

### అధికారులపై రాజకీయ ఒత్తిడి

### దీంతో పొంతన లేని విధంగా రికవరీ ఉత్తర్వులు.

**సత్యమేవ జయతే న్యూస్: టేక్మాల్** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నవేనని టేక్మాల్ పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. సొసైటీలో రూ.23,34,933 అవినీతి జరిగిందని, అట్టి డబ్బును రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారని, అవినీతికి పాల్పడిన ఛైర్మన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, పార్టీ నాయకులు శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ.11,46,325 అవినీతి జరిగినట్లుగా చెప్పిందంట్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. సొసైటీకి సంబంధించిన పాత గోదాం రిపేరు, ప్రహారిగోడ నిర్మాణం, సీసీ, నీటి సౌకర్యం కోసం వేసిన బోరు ఖర్చులను కొత్తగా నిర్మించిన భవనానికి సంబంధించిన బిల్లులో విచారణ అధికారులు చూపడం వల్లనే ఈ తేడా ఉందన్నారు. 2019లో పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం తీర్మానం చేయడం జరిగిందని, 2020లో బంకు ప్రారంభించినట్లు చెప్పారు. పెట్రోల్ బంకు నిర్మాణం కోసం అయిన ఖర్చును ఎంబి ప్రకారమే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే బంకు నిర్మాణం పూర్తి చేసి, పెట్రోల్ తెచ్చినప్పటికి అమ్మకానికి అనుమతికి 18నెలలు ఆలస్యం కావడం, అదే సమయంలో పెట్రోల్ ధర తగ్గడం వల్ల వ్యత్యాసం వచ్చిందన్నారు. పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులకు సంబంధించినది. పెట్రోలు ఎంత కొనుగోలు చేశారు, ఎంత అమ్మకం జరిగింది, మిగులు ఉన్న పెట్రోల్ ఎంతా అనేది పూర్తిగా లెక్కలు చూడకుండానే రూ.5,14,167 అక్రమాలు జరిగాయని చెప్పడం సరికాదన్నారు. రుణాలు ఇచ్చినప్పుడు రైతుల నుంచి షేర్ అమౌంట్ తీసుకునేది బ్యాంకు. దీనికి ఛైర్మన్ కు ఏమీ సంబంధం లేదు. రైతుల నుంచి 10శాతం కంటే ఎక్కువగా షేర్ అమౌంట్ తీసుకుంటున్న విషయం నాకు తెలియదన్నారు. కేవలం రాజకీయ దురుద్వేశ్యంతో చేస్తున్న ఆరోపణలు తప్ప ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవినీతి విచారణ ఉండదని, పార్టీలో చేరాలని తనపై ఎంతటి ఒత్తిడి చేసిన తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తాను కాంగ్రెస్ ఉన్న సమయంలో కనిపించని అవినీతి, బిఆర్ఎస్ పార్టీలో చేరాక, అది కూడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలిసిందా అన్నారు. రైతుల సమక్షంలో బహిరంగ సమావేశం నిర్వహించి అవినీతిపై చర్చిద్దామన్నారు. విచారణ పూర్తి స్థాయిలో జరగలేదని, అసంపూర్తిగా ఉందన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ అభివృద్ధి పథంలో ఉన్న సొసైటీలో విచారణ పేరిట రైతులకు బ్యాంకు నుంచి లోన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందన్నారు. జిల్లాలోని సొసైటీలన్ని రూ.5లక్షల వ్యవయంతో భవనం కడితే గతంలో ఉన్న సొసైటీ ఛైర్మన్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూ.6.32లక్షల వ్యయంతో భవనం కట్టారని చెప్పారు. జిల్లాలో అంతట రూ.5లక్షలు ఐతే టేక్మాల్ లో మాత్రం రూ.6.32లక్షలు తీసుకున్నవాళ్లు అవినీతి గురించి మాట్లాడటమా..? అని సొసైటీ చైర్మన్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిక అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించనట్లుగా విచారణ ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. పొంతన లేదని విధంగా ఉన్న రికవరీ ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అవినీతి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సాదు కిషన్, మాజీ సర్పంచ్ లు, సాయిలు, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్ మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు యంఏ సలీం, నాయికోటీ భాస్కర్, కమ్మరి సిద్దయ్య, చింతా రవి, గోవింద చారి, సాయిబాబా, దుర్గయ్య, మల్లేశం, సుధాకర్, ఈశ్వరప్ప, సాయిబాబా,యాదయ్య, మాణిక్యం, రమేష్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ రోడ్లకు మహర్ధష





**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని రోడ్లన్ని సిసి రోడ్లుగా మారుతున్నాయి.ఇంతకుముందు మున్సిపాలిటీలోని రోడ్లపై వాహనాలు నడిపించాలన్న, నడవాలన్న నరకం కనిపించేది.మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్ని తవ్వేసి అట్లాగే ఉంచారు.దానిద్వారా అన్ని వార్డులలో రోడ్లన్ని గుంతలమయంగా మారాయి.ముఖ్యంగా సేవాలాల్ చౌక్ నుండి పంచాగామ కమాన్ వరకు గల రోడ్డు 3 ఫీట్ల లోతు గుంతలతో దారుణంగా తయారయ్యింది. వాహనదారులు అటువైపు నుండి వెళ్లాలంటేనే జంకేవారు.సుమారు 11 ఏళ్లుగా ఇదే రహదారిపై ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అక్రమంగా తరలివెళ్లే ఇసుక లారీలు,కట్టెల ట్రాక్టర్లు,రేషన్ బియ్యం వాహనాలు తప్ప ఇతరులు ఆ దారిగుండా వెళ్ళేవారు కాదు.ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ గత 3 రోజులుగా రాత్రిపగలు లేకుండా ఈ రోడ్డు మరమ్మత్తు పనిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో,ఆదేశాల మేరకు మున్సిపాలిటీ రోడ్లన్ని అద్దంల ఏర్పాటు చేస్తున్నావ్ అన్నారు.బైపాస్ రోడ్డు కోసం ప్రజల వినతిమేరకు ఆయన స్పందించి లక్షల రూపాయల వ్యయంతో తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నాము అన్నారు.ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు అని ప్రజలు చర్చికుంటున్నారు

# సేవాలాల్ స్పూర్తితో పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్లు పంపిణీ చేసిన గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్.

**సత్యమేవ జయతే – మహబుబాబాద్**

మహబుబాబాద్ స్థానిక మానుకోట జిల్లా పట్టణ శివారు సాలర్ తండాలోని మండల ప్రజా పరిషథ్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో భాగంగా పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్, పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను ప్రధానం చేయడం జరిగింది. గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ స్పూర్తితో విద్యార్థులు చదువుకోవాలని భారతదేశంలోని వేల సంవత్సరాలుగా బంజారా ల ఆరాధ్య దైవంగా ఉన్నారు .అలాగే మహిళల చైతన్య కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం బంజారా జాతి విజ్ఞానమ్ కోసం ఎంతో కృషి చేసిన మహానాభావుడు అని కొనియాడారు. సమాజంలో బంజారాలు ధర్మం కోసం పనిచేయాలని జాతి మేల్కొల్పులో భాగస్వాములు కావాలని తెలిపారు. సేవాలాల్ జయంతి జరుపుకివడమే ముఖ్యం కాదు సేవాలాల్ మహరాజ్ ఆశయాలను మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేదలకు అనాధ లకు విద్యార్థుల కు సహాయ సహకారం అందించాలని విద్యలో విద్యాభి వృద్ధి లో ఎదుగుదలకు తోడ్పాడాలని చేయూత ఇవ్వాలని కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహమ్మద్ రిజ్వానా ,తెలంగాణ గిరిజన సంఘము జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న



నాయక్, మండల మిస్ కో ఆర్డినేటర్ లింగాల సాగర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు లలిత, యాకమ్మ, విజయ, రమ్య ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహన్ .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల పోరాట ఫలితంగా వీధి సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులకు నష్టపరిహారం

**సత్యమేవ జయతే – కాకినాడ** కాకినాడ : ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం కేసులో ప్రభుత్వం సుబ్రమణ్యం తల్లి వీధి నూకరత్నకు చట్టంలో భాగంగా నెలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు అయింది. 2022 నుంచి 12 ఫిబ్రవరి 2025 వరకు పెన్షన్ ఆగిపోయింది. చార్జి సీటు పెట్టిన తర్వాత ఇవ్వవలసిన సొమ్ముకు అప్పుడే ప్రోసిడింగ్స్ ఇచ్చినప్పటికీ సొమ్ము మాత్రం ఇవ్వలేదు. నాటి నుంచి చేస్తున్న పోరాట ఫలితంగా పెన్షన్ ఛార్జ్ షీట్ సొమ్ము చెల్లించారు. ఇంకా ఇవ్వవలసిన భూమి,కట్టవలసిన ఇల్లు, అతని సోదరుడికి ఇస్తానన్న ఉద్యోగం నేటికీ ఇవ్వలేదు ఇవి అందే వరకు కూడా పోరాటం చేస్తామని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్( ఇండియా) అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి డాక్టర్ పిట్టా వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ పోరాటంలో కలిసి వచ్చిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## మానవత్వం చాటుకున్న ఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్



**సత్యమేవజయతేనారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో సబ్స్టేషన్ వద్ద శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు ఆటో ఢీకొనడంతో ఆటోలో ఉన్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో అటుగా వెళుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ క్షతగాత్రులను నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి స్వయంగా తరలించి చికిత్స చేయించారు.

## సేవాలాల్ స్పూర్తితో పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్లు పంపిణీ చేసిన గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్.



**సత్యమేవ జయతే – మహబుబాబాద్** మహబుబాబాద్ స్థానిక మానుకోట జిల్లా పట్టణ శివారు సాలర్ తండాలోని మండల ప్రజా పరిషథ్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో భాగంగా పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్, పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను ప్రధానం చేయడం జరిగింది. గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ స్పూర్తితో విద్యార్థులు చదువుకోవాలని భారతదేశంలోని వేల సంవత్సరాలుగా బంజారా ల ఆరాధ్య దైవంగా ఉన్నారు .అలాగే మహిళల చైతన్య కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం బంజారా జాతి విజ్ఞానమ్ కోసం ఎంతో కృషి చేసిన మహానాభావుడు అని కొనియాడారు. సమాజంలో బంజారాలు ధర్మం కోసం పనిచేయాలని జాతి మేల్కొల్పులో భాగస్వాములు కావాలని తెలిపారు. సేవాలాల్ జయంతి జరుపుకివడమే ముఖ్యం కాదు సేవాలాల్ మహరాజ్ ఆశయాలను మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేదలకు అనాధ లకు విద్యార్థుల కు సహాయ సహకారం అందించాలని విద్యలో విద్యాభి వృద్ధి లో ఎదుగుదలకు తోడ్పాడాలని చేయూత ఇవ్వాలని కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహమ్మద్ రిజ్వానా ,తెలంగాణ గిరిజన సంఘము జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, మండల మిస్ కో ఆర్డినేటర్ లింగాల సాగర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు లలిత, యాకమ్మ, విజయ, రమ్య ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహన్ .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం.నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో సేవాలాల్ మహరాజ్ గారి జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం సేవాలాల్ మహరాజ్ మరియు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు

కే చంద్రశేఖర రావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బంజారా సోదరుల కోసం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.అలాగే నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలో బంజారా భవన్ మరియు ప్రతి తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి ప్రతి తాండకు బీటి రోడ్లు వేయించారని తెలిపారు. గిరిజనుల కోసం వసతి గృహాలను పాఠశాలలను నిర్మించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ కౌన్సిలర్ విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు లక్ష్మణ్ రావు, నారాయణ, మల్గొండ, ఉబేద్, అంజా గౌడ్,శంకర్ నాయక్, సంతోష్ కురుమ, సల్మాన్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవ సందర్భంగా వృక్షార్చన పోస్టర్ నీ ఆవిష్కరించిన దాసరి ఉష



**సత్యమేవ జయతే - పెద్దపల్లి** పెద్దపల్లి : శనివారం రోజు పెద్దపల్లి పట్టణం జండా చౌరస్తా దగ్గర పెద్దపల్లి నియోజకవర్గం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ బొల్లం భూమేశ్ గారి ఆధ్వర్యంలో వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు

ఈ సందర్భంగా ఉష గారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన సందర్భంగా 101 మొక్కలు నాటి కెసిఆర్ గారి ఆరోగ్యం బాగుండాలి ఆయన జీవితం కూడా నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుంది .

కెసిఆర్ పాలనలో పల్లె ప్రకృతి వనలు, నర్సరీలు పెట్టడం జరిగింది. తెలంగాణ గడ్డ నే పులకరించి పోయింది. కానీ నేడు ఈ రేవంత్ రెడ్డి పాలనలో ఎక్కడా చూసినా ఎలా ఉందో అందరికి తెలుసు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా 101 మొక్కలను నాటడం జరుగుతుందని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ని పెద్దపల్లి లో ముందుకు తీసుకున్న బోల్లం భూమేష్ గారికీ, మాజీ ఎంపీ జోగినిపెల్లి సంతోష్ గారికీ, ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాగృతి నాయకుడు మనోజ్, బీఆర్ఎస్ నాయకులు భూమెష్, అంబోజు నాగరాజు , చిట్టవేని వినీత్, నార్ల సాయి, శ్రీనివాస్,రాజేష్, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ జయంతి



**సత్యమేవ జయతే - సంగారెడ్డి** సంగారెడ్డి : సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ గౌరాధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అందరికీ మార్గదర్శ అని, జీవన విధానాన్ని,సమాజంలో మానవత్వాన్ని నేర్పిన వ్యక్తి అని, సేవాలాల్ మారాజు కూడా అందరికీ ఆదర్శ ప్రాయుడేనాని, అన్ని వర్గాల వారు ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజన సమాజం నిర్మించాలని, అదే విధంగా అంబేద్కర్ అడుగుజాడలో, పూలే ఆశయ సాధనలో అంబేద్కర్ సంఘం యువకులు పనిచేయాల్సిందిగా తెలిపినారు.రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో మన సత్తా చూపే విధంగా ఎన్నికలో నిలబడ్డ అభ్యర్థుల్లో బహుజన భావాలు ఉన్న వ్యక్తులనే ఎన్నుకునే విధంగా మన%శీ% వ్యక్తులను గుర్తించి విద్యావంతుల ఓటు ప్రభావితం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,వచ్చే వారంలో పెద్ద ఎత్తున విద్యావంతుల,మేధావుల, బహుజన వాదులు, అంబేద్కర్ వాదుల సమావేశం నిర్వహించి ఎమ్మెల్సీ ఓట్లల్లో బహుజన వాదులను ఎన్నుకునే విధంగా ఆల్ ఇండియా అంబేద్కర్ వి సంఘం పనిచేస్తుందని జిల్లాలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పనిచేయాల్సిందిగా ఈ సందర్భంగా సూచించడం జరిగింది

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ పోతురాజు పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, జిల్లా కార్యదర్శిలు జోగ్యాల్ల రాజు, అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ బి పురుషోత్తం ధనరాజ్, ఆకాష్, బి రమేష్,ప్రమోద్, మన్నె సాగర్, నందకిషోర్, గోపాల్, యోహాన్,ప్రవీణ్, వేణు,కాడి రాజు, మొగులయ్య,కుమార్,ఉదయ్, హనుమంతు, జెల్ల సురేష్, సదానందం లాల్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మేగ్యనాయక్ తాండాలో ఓ వ్యక్తి హత్య



సత్యమేవజయతేబినారాయణఖేడ్నిజాంపేట్ మండల ప్రధాన రహదారిపై మేగ్యనాయక్ తాండాకు చెందిన దశరథ్ కుటుంబీకులు ధర్నా నిర్వహించారు.

దశరథ్ అనే వ్యక్తి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్లో కనిపించడం లేదని ఫిర్యాదు చేసి నాలుగు రోజులైంది. ఇప్పటివరకు పోలీసులు అతని ఆచూకీ కనుగొనలేదని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.ఇంతలో, ఒక వ్యక్తి నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్కు వచ్చి, తానే దశరథ్ను హత్య చేశానని చెప్పి లొంగిపోయాడు. అయినా, దశరథ్ మృతదేహం ఇంకా కనుగొనబడలేదని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.ఆ వ్యక్తి పేరు గోపాల్ అని తెలిసింది. అతను తన కూతురును వెంబడిస్తున్నాడు అందుకు తానే దశరథ్ను చంపానని పోలీసులకు చెప్పినప్పటికీ, పోలీసులు ఇంకా దశరథ్ మృతదేహాన్ని కనుగొనలేదని కుటుంబీకులు విమర్శిస్తున్నారు.

# మోదీ జీకి"అమెరికా"పర్యటన చేదు అనుభవమే



**సత్యమేవ జయతే - అమెరికా** అమెరికా : అదేపనిగా పిలిపించుకొని వాతలు పెట్టించుకున్నట్లు ఉంది మన ప్రధాని వాలకం చూస్తుంటే. వాళ్ళకైవాళ్ళు పిలిచారో, ఆహ్వానించారో, లేక? ఈ పెద్దమనిషే ఆహ్వానించేలా, పిలిచేలా చేసుకున్నారో తెలియదు. కానీ, ఒక అగ్రరాజ్యం మూడోవ దేశంగా భారత్ ను.. అంతకంటే ముందు మొదటి దేశంగా ఇజ్రాయెల్, రెండవ దేశంగా జపాన్, మూడవ దేశంగా “”భారత్ అదే ఇండియాను” ను ఆహ్వానించినట్లే, ఆహ్వానించి.. పిలిచినట్లే, పిలిచి.. మనవాడి మొహంలో నెత్తరచుక్కలేకుండా.. పర్యటన ఆసాంతం సప్పిడిగా, కళాహీనంగా.. సంతోషమే, ఆనందమేలేకుండా.. ఒకరకంగా బయపెట్టి పంపినంతపని చేసినట్లుఉంది చూస్తూఉంటే. ఈసారి పర్యటన మొత్తం.. గతంలోలాగకాకుండా.. ఎక్కడేగాని జోష్ లేకుండా.. ప్రతిక్షణం “”ముభావం””గా కనపడిన సన్నివేశం, సందర్భమే. అగ్రరాజ్య నూతన అధినేత డొనాల్డ్ ట్రంప్.. ప్రతిదీ మొహమాటంలేకుండా కుండబద్ధలు కొట్టినట్లు మొహాన్నే మాట్లాడి.. మన మోదీకి చుక్కలు చూపించిన పరిస్థితి. ఇంతకూ అగ్రరాజ్య “అమెరికా””కు వెళ్ళి.. ఏంసాధించావయ్య మోదీ జీ అంటే.. ఏమీలేదు గుండు సున్నా అనే చెప్పకతప్పదు. క్రితం సారి పర్యటనలలోనైనా.. ఏదో పోయినందుకు.. ఐక్య రాజ్య సమితి (ఐరాస) భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కల్పించిండని అడిగేవారు. ఈసారి ఏమోగానీ.. నోరుమెదిపే అవకాశమేలేకుండా చేసుకున్న పరిస్థితి. ఇంతటి బలహీనస్థితిని భారత్ ఎప్పుడూ ఈ 75 సంవత్సరాలలో ఎదుర్కోలేదంటే దయచేసి అర్థం చేసుకోగలరు. ఎందుకు మనలను మూడో దేశంగా పిలుపిచ్చారో.. కొద్దిగా బుర్రబుద్ధి పెడితే.. అర్థం చేసుకోవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రగణ్య దేశాలైన “ఇజ్రాయెల్ మరియు జపాన్” మొదటి, రెండవ దేశాలుగా పిలిపించుకొని.. “”%జుఎవీ%ల పనితీరు, పెగాసెస్ స్పైవేర్”” గురించి, ఆ దేశాలతో లోతుగా చర్చించి, క్షుణ్ణంగా తెలుసుకొని.. వారితోపాటు అలాగే.. టెస్లా దిగ్గజం ఎలాన్ మాస్క్, ముఖపుస్తక దిగ్గజం మార్క్ జూకర్ బర్గ మరియు ఇంకొంతమంది నుంచి పూర్తి సమాచారం రాబట్టుకొని.. తరువాత మనోడిని మూడవ దేశంగా రప్పించుకున్నట్లు, పిలిపించుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. తర్వాత వీటన్నింటిపై క్లాస్ తీసుకొని ఉంటాడని తెలుస్తోంది, అర్థమవుతుంది మరియు కనపడుతోంది.మామూలుగా అయితే.. పెద్దగా పట్టించుకునేవారుకాదు.. మొన్న వాళ్ల ఎన్నికలలో ఏలుపెట్టినట్లు, జోక్యం చేసుకున్నట్లు మరియు ప్రభావితం చేసినట్లు వారివద్ద సమాచారం. అందుకే, దానిని వారు జీర్ణించుకోలేక పోతున్నట్లు కూడా వార్తలు గుప్పుమన్న పరిస్తితి. నిజంగా ఇతనిని పిలిపించింది.. రెండు దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగు, బలోపేతం చేసుకోవడానికో, ఇతర రంగాల్లో పరస్పరం సహకారం అందించుకోవడానికో పిలిపించినట్లు, ఆహ్వానించినట్లు లేదు. అదే నిజమయితే.. ఈయన పర్యటన కొనసాగుతుండగానే అక్రమ వలసదారులను అగౌరవంగా, అవమానకారంగా చేతులకు బేడీలువేసి, ప్రత్యేక విమానంలో ఎందుకు పంపిస్తారు?. అంతేకాకుండా.. ఈ పెద్దమనిషి ముందరే చర్యకు ప్రతిచర్య అన్నట్లు.. మేము కూడా అధిక సుంకాలు విధిస్తామని మొహాన్నే ఎందుకు చెపుతారు? మొత్తానికి ఏదో పిలిచి హెచ్చరిక ఇచ్చి పంపినట్లు తెలుస్తోంది. భారత్ కు ఎందుకు ఈ పరిస్థితి దాపురించిందో.. విజ్ఞులు, మేధావులు మరియు చైతన్యవంతులైనా నిజమైన మరియు స్వచ్ఛమైన భారతీయులు అర్థం చేసుకొమ్మని.. మోదీ జీ పర్యటన మొత్తం అసహనం, అసంతృప్తి సహా నిరాశ, నిస్పృహతో పాటు తీరని విషాదాన్నే, చేదు అనుభవాన్ని నింపిందని చెప్పక మరియు అభివర్ణించక తప్పదని ఈ సందర్భంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.



## బాలాపూర్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో సంత్ సేవలాల్ గారి జయంతి వేడుకలు

**సత్యమేవ జయతే - రంగారెడ్డి** రంగారెడ్డి : శనివారం రోజు సాయంత్రం రంగా రెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ స్వేరో సర్కిల్ లో సంత్ సేవలాల్ గారి జయంతి నిర్వహించడం జరిగింది. కమాండర్ మైలారం జగన్, స్వేరో సర్కిల్ విద్యార్థులకు సంత్ సేవలాల్ గారి గురించి వివరిస్తూ, గొప్ప చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన గిరిజన తెగ బంజారాలు. సేవలాల్ మహా రాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. చిన్నా భిన్నం గా ఉన్న బంజారా సమాజాన్ని సేవలాల్ మహారాజు ఏకం చేశారు. బంజారా జాతిని మూఢ నమ్మకాల నుండి, హింసా మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని చెప్పారు. ఈయన జయంతి ని బంజారాలు ఒక పండుగలా జరుపుకుంటారు అని మైలారం జగన్ విద్యార్థులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మైలారం లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

# వన్నె తగ్గుతున్న ఎర్ర బంగారం ధర..



వన్నె తగ్గుతున్న ఎర్ర బంగారం ధర..

సత్యమేవ జయతే - జూలూరుపాడు

జూలూరుపాడు : దేశానికి పట్టెడు అన్నం పెట్టే అన్నదాతను ఈ ఏడాది ఎర్ర బంగారం అప్పుల పాలు చేస్తుంది. రేయనకా పగలనకా పంట పొలాల్లో శ్వేతం చిందించిన అన్నదాతకు చిల్లి పైసా మిగలక ఒక అప్పుల పాలవుతున్నాడు. ఆటుపోట్లు ఎదుర్కొంటూ సాగు చేపట్టిన రైతులకు పంట చేతికి వచ్చే సమయంలో బహిరంగ మార్కెట్లో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది మండలంలో సుమారు నాలుగువేల ఎకరాల్లో మిర్చి సాగు చేయగా గిట్టుబాటు ధర లభించడంతో ఈ ఏడాది మండలంలో సుమారు 5 ఎకరాలకు పైగా రైతులు మిర్చి సాగు చేసేందుకు మొగ్గు చూపారు. మిర్చి పంట చీడపీడల బారిన పడకుండా భారీగా పెట్టుబడులు పెట్టి ఈ ఏడాది సాగు చేపట్టారు. ఎకరాకు సుమారు లక్షకు పైగా పెట్టుబడి అయినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కూలీల కొరత ఏర్పడడంతో మిర్చి ఏరేందుకు పక్కా రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకుని వచ్చి పొలాల వద్ద గుడారాలు వేసి మిర్చి ఏరించే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ఎకరానికి సుమారు 30 వేల రూపాయలకు పైగా మిరప తోటలు కోసేందుకు ఖర్చు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో మిర్చి ప్రస్తుతం క్వింటాలకు పదివేల నుంచి 12000 మాత్రమే నాణ్యతను బట్టి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో పెట్టుబడి కూడా రాని పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి ఈ ఏడాది మరీ అధ్వానంగా మారిందని పేర్కొంటున్నారు. అరుకాలం కష్టించిన పంట కల్లాలకు చేరింది తాలుకాయ నాసిరకంను గ్రేడింగ్ చేసి నాణ్యమైన మిర్చిని సిద్ధం చేసి కల్లాలో పట్టాలు కప్పి వచ్చిన కొద్దిపాటి దిగుబడిని రైతులు అమ్మకానికి సిద్ధం చేశారు. రైతుల చేతికి పంట రాగానే ఒకసారిగా మిర్చి ధర పతనం ప్రారంభమైంది దీంతో మిర్చిని అమ్మేందుకు రైతులు సాహసించడం లేదు. అలా అని మిర్చిని ఎలా నిల్వ ఉంచాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. కల్లాల్లో ఉన్న సమయంలో అకాల వర్షాలు వస్తే మిర్చి నాణ్యత తగ్గి మరి రేటు తగ్గుతుందని భయపడుతున్నారు. అలా అని ఏసీ గోడౌన్ లో నిల్వ ఉంచుదామంటే పెట్టిన పెట్టుబడులే వచ్చేలా లేవని గోడౌన్ల భారం అదనంగా పడుతుందంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# పునర్నిర్మాణం గావించిన శివాలయాన్ని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : గండిపేట గండి మైసమ్మ ఆలయం ప్రక్కన ముక్తేశ్వర స్వామి శివాలయముపున నిర్మాణం శ్రీ గణేష్ స్వామి ఆలయం మాత పోచమ్మ దేవాలయంశ్రీ ప్రశాంతి యాదవ్ దంపతుల ద్వారా నిర్మాణం గావించడం చాలా సంతోషం శివాలయం తో పాటు గణేష్ మందిరం దయగల తల్లి పోచమ్మ ఆలయంకూడా నిర్మించడం జరిగింది. గండిపేట చెరువు గండి మైసమ్మ గోల్కొండ చరిత్రకు ఉన్నంత ప్రాధాన్యం ఉంది. నిజాం నవాబుల కాలం నుండి కూడా పూజలు నైవేద్యాలు వేద పండితులచే అర్చనలు మరియు గొప్ప నెల నెల పూజలు,ఆవిష్కారాలు జరుగుతూనే ఉంటుండేవి. ముఖ్యంగా ఆషాడ మాసం బోనాలకు గోల్కొండ మరియు గండిపేట గండి మైసమ్మ హైదరాబాదుకు తలమానికంగా ఉండేవి.
కొంతమంది ముస్లిం పాలకులు హిందూ దేవాలయాలను కూడా అభిమానంగా మర్యాదగా చూసేవారు ఆ కాలంలో కూడా గండి మైసమ్మ ఆలయ పూజలు జరిగేవి. పక్కనే శివాలయం మరికొన్ని చిన్నచిన్న ఆలయాలు కూడా వెలిసినవి ఈ మధ్యనే ప్రశాంతి యాదవ్ లాంటి పెద్దలు ధర్మకర్తలు దేవాలయాల నిర్మాణానికి పునర్నిర్మాణానికి పూనుకోవడం గొప్ప విషయం. ప్రశాంత్ యాదవ్ గారికి కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు చల్లగా చూడాలని అమ్మవారి ఆశీస్సులతో సమాజం కు సేవ చేసి మంచి పనులకు పాటుపడాలని బేరి రామచందర్ యాదవ్ భగవంతుణ్ణి ప్రార్థించారు.
ప్రశాంతి యాదవ్ గారు మరియు వారి స్నేహితులు అభిమానులు బేరి రామచంద్ర యాదవ్ గారిని,బృందంలో ఉన్న బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ గారిని శేర్లింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ గారిని సభ్యులను శాలువాలతో సత్కరించి ఆలయ సందర్శన గావించారు. భేరి రామ చందర్ యాదవ్ శివాలయము గండిపేట గండి మైసమ్మ ఆలయం సందర్శించి దర్శనం చేసుకుని భగవంతుడు అందరిని చల్లగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ సత్యనారాయణ యాదవ్, గొర్ల హరీష్ యాదవ్, మణికంఠ, రాష్ట్ర మంత్రివర్యులు మరియు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యేలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు మహిళలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు స్వీకరించారు అందరికీ ఆ స్వామివారి మరియు కట్ట మైసమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని కోరుకున్నాము.

# ఎడ్లబండిపై ఊరేగిన తిక్క వీరేశ్వరుడు.. శేషంగా తరలొచ్చిన భక్తులు







సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : డాల్ బొమ్మల కళాకారుల నృత్య ప్రదర్శనలు, మేళతాళాలు, భాజ భజంత్రీలు, పటాకుల మోత, మార్మోగుతుండగా.. భక్తుల శివ నామస్మరణలు, నందికోల సేవ, చిన్నారుల హారతుల నడుమ తిక్కవీరేశ్వరుడు పురవీధుల గుండా ఊరేగాడు. పట్టణంలోని తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తిక్కవీరేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో చూడముచ్చటగా అలంకరించిన ఎడ్లబండిపై ఆశీనులను చేసి పట్టణంలో పురవీధుల గుండా భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా ఆలయ వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మిరెడ్డి స్వగృహం నుంచి తిక్క వీరేశ్వర స్వామిని ఎడ్లబండిపై ఆశీనులను చేసి ఊరేగింపుగా ఆంజనేయస్వామి దేవాలయం, పాత బస్టాండ్ మీదుగా తిక్కవీరేశ్వరస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కళశస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తూ పుట్టమన్ను తెచ్చి మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులతో పందిరి వేసి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి చట్టసేవలో భాగంగా మొండి సట్టంపై తిక్కవీరేశ్వరుడు పురవీధుల గుండా ఊరేగారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.
ఆకట్టుకున్న డాల్ బొమ్మల కళాకారుల ప్రదర్శనలు ..
డాల్ బొమ్మల కళాకారులు, విద్యార్థుల భక్తి గీతాల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఊరేగింపులో కళాకారుల నృత్యాలను చూసి భక్తులు తన్మయత్వం చెందారు. తిక్కవీరేశ్వరస్వామి ఎడ్లబండిపై ఊరేగుతుండగా, భక్తులు ఊరేగింపులో భారీ ఎత్తున పాల్గొనడంతో అయిజ పట్టణం భక్తిపరవశంతో మునిగింది.

# కొత్త ఏడాదిలో వైట్ కాలర్ జాబ్స్ దూకుడు.. ఆ 3 రంగాల్లో ఫుల్ డిమాండ్!



కొత్త ఏడాదిలో వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు ఊపందుకున్నాయి. వీటితో పాటు గ్రీన్ ఉద్యోగాలు కూడా నిరుద్యోగ యువతలో ఆశలు రేకెత్తిస్తున్నాయి. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది జనవరిలో వైట్ కాలర్ జాబ్స్ 32 శాతం, గ్రీన్ ఉద్యోగ నియామకాలు కూడా దాదాపు 41 శాతం పెరిగినట్లు ఇన్‌సైట్స్ ట్రాకర్ తాజా నివేదిక వెల్లడించింది..దేశంలో వైట్-కాలర్ ఉద్యోగ నియామకాలు గతేడాదితో పోల్చితే ఈ ఏడాది జనవరిలో 32 శాతం పెరిగినట్లు ఇన్‌సైట్స్ ట్రాకర్ తాజా నివేదిక వెల్లడించింది. సెమీకండక్టర్లు, ఎనర్జీ, వ్యర్థాల నిర్వహణ, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాలే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. వినియోగదారుల డిమాండ్ పెరుగుదల, కేంద్ర బడ్జెట్ 2025-26 నుంచి వ్యూహాత్మక ప్రోత్సాహకాల చొరవల దృష్ట్యా.. ఈ నియామకాలు ఊపందుకున్నట్లు తెలుస్తోంది.ఇక అలాగే క్లీన్ ఎనర్జీలో గత రెండేళ్లలో గ్రీన్ ఉద్యోగాలు కూడా గణనీయమైన వృద్ధిని సాధించాయి. ఈ రంగంలో దాదాపు 41 శాతం నియామకాలు పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. బెంగళూరు, ఢిల్లీ, పూణే.. కీలక కేంద్రాలుగా ఈ ఉద్యోగాలు ఉద్భవించాయి. పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రిక్ వాహనాలు (%జు౦%), గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల వృద్ధి కారణంగా 2025లో గ్రీన్ ఉద్యోగాలకు మరో 11 శాతం డిమాండ్ పెరుగుతుందని అంచనా. దీంతో దేశ జాబ్ మార్కెట్‌లో వేగవంతమైన వృద్ధి కనిపిస్తుంది. పలు కీలక పరిశ్రమలలో నియామకాలు పెరుగుతున్నాయి. ట్రావెల్, రిటైల్, గ్రీన్ ఉద్యోగాలు వంటి రంగాల్లో ఉద్యోగ నియామకాలు మాంచి ఊపుమీద ఉన్నాయి. ఇవన్నీ బిజినెస్ కాన్ఫిడెన్స్, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తుందని ఫౌండిట్‌లోని చీఫ్ రెవెన్యూ, గ్రోత్ ఆఫీసర్ ప్రణయ్ కాలే అన్నారు. వీటికి తోడు పునరుత్పాదక ఇంధనం, సస్టైనబుల్ ఫోకస్డ్ పరిశ్రమలకు మద్దతుగా ప్రభుత్వ విధానాలు, బడ్జెట్ నిబంధనలు ఈ నియామకాల పెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్, ప్రభుత్వ చొరవ కారణంగా ట్రావెల్, టూరిజం రంగం జనవరిలో 17 శాతం నియామకాల పెరుగుదల కనిపించింది. %ూ×% ఆధారిత ట్రావెల్ టెక్నాలజీలో ఏవియేషన్, లగ్జరీ టూరిజం, ఎకో-టూరిజంలో కొత్త ఉద్యోగాలు పుట్టుకొచ్చాయి. ఇక రిటైల్ రంగంలో 24 శాతం నియామక వృద్ధి కనిపించింది. ఫలితంగా జాబ్ మార్కెట్లో సప్లై చైన్ మేనేజ్‌మెంట్, కస్టమర్ అనుభవం, %ూ×%-ఆధారిత రిటైల్ విశ్లేషణలలో నైపుణ్యం కలిగిన నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నియామకాల్లో టైర్ 2 నగరాలు హబ్‌లు ఉపాధి కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి.

## ఆర్మీ జవాను మృతి



సత్యమేవజయతేఅనంతపురం జిల్లాబ్రహ్మసముద్రానికి చెందిన బీఎస్ఎఫ్ జవాను ఢిల్లీలో మృతిజమ్మూకశ్మీర్ కు విధుల నిమిత్తం భార్య, పిల్లలతో వెళ్తుండగా ప్రమాదం ఢిల్లీ స్టేషన్ కు రైలు వస్తుండగా భార్య మెడలో గొలుసు లాక్కెళ్లిన దొంగ.ఆ దొంగ కోసం రైలు నుంచి దూకే ప్రయత్నంలో పక్క పట్టాలపై పడిన లక్ష్మన్న(33) పక్కన పట్టాలపై వస్తున్న మరో రైలు ఢీకొనడంతో ఆర్మీ జవాన్ లక్ష్మన్న అక్కడికక్కడే మృతి చెందారు దీంతో అక్కడ విషాద చాయలు అలుముకున్నాయి

## కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టండి.. కేటీఆర్ పిలుపు




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలని నిర్వహించాలని గులాబీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కేటీఆర్ సూచించారు.

## విస్కీ లవర్స్ ఎగిరి గంతేసే వార్త.. ఆ బ్రాండ్‌పై 50 శాతం సుంకం తగ్గింపు




అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై సుంకాలను తగ్గించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మెరికన్ బోర్బన్ విస్కీపై దిగుమతి సుంకాన్ని భారత్ 50 శాతానికి తగ్గించారు. 150 శాతం ఉన్న సుంకాన్ని భారీగా తగ్గించారు. ఆ వివరాలు ఇలాఅమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ సుంకాలపై చర్చలు జరిపిన తరువాత కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై సుంకాలను తగ్గిస్తోంది కేంద్రం. అందులో భాగంగానే అమెరికన్ బోర్బన్ విస్కీపై దిగుమతి సుంకాన్ని భారత్ 50 శాతానికి తగ్గించింది. అయితే, ఇతర మద్యం దిగుమతులపై మాత్రం ఎలాంటి తగ్గింపు ప్రతిపాదన లేదు. భారత్ బోర్బన్ విస్కీని ఎగుమతి చేసే ప్రధాన దేశం అమెరికా. భారత్ లోరి దిగుమతి చేసుకునే అటువంటి మద్యంలో దాదాపు నాలుగో వంతు వాటా కలిగి ఉంది.బోర్బన్ విస్కీపై గతం సుకం 150 శాతం ఉండేది. 2023-24లో భారతదేశం 2.5 మిలియన్ డాలర్ల విలువైన బోర్బన్ విస్కీని భారత్ దిగుమతి చేసుకుంది. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసి 500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారతదేశం, అమెరికా నిర్ణయించాయి. సుంకాలను తగ్గించడానికి కి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి ప్రణాళికలను ప్రకటించాయి. సుంకాలను తగ్గించడంతో పాటు మార్కెట్‌ను పెంచే లక్ష్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఒక ప్రణాళికను ప్రకటించారు.2023-24లో భారత్ 2.5 మిలియన్ డాలర్ల విలువైన బోర్బన్ విస్కీని దిగుమతి చేసుకోనుంది. బోర్బన్ విస్కీ అనేది ప్రధానంగా మొక్కజొన్న నుండి తయారైన బ్యారెల్-ఏజ్డ్ అమెరికన్ విస్కీ. కేవలం ఇది మాత్రమే కాకుండా మరికొన్ని వస్తువులపై కూడా సుంకాన్ని తగ్గించే ఆలోచన కేంద్రానికి ఉంది.

## హమాస్ నుంచి మరో ముగ్గురు బందీల విడుదల



గాజాసిటీ : ఇజ్రాయెల్ హమాస్ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా మరో ముగ్గురు బందీలను హమాస్ శనివారం విడుదల చేసి రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. సాగుయ్ డెకెల్ చెన్ (36),అలెగ్జాండర్ ట్రుపనోవ్ (29), యైర్ హార్న్(46)లను విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. ఖతర్, ఈజిప్టు మధ్యవర్తిత్వంలో గత నెల ఇజ్రాయెల్‌హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. ఈమేరకు హమాస్ తమ చెరలోని 94 మంది బందీల్లో 33 మందిని విడుదల చేయనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనియులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటివరకు పలు దఫాలుగా 21 మంది బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా, 730 మంది పాలస్తీనా ఖైదీలకు టెల్‌అవీవ్ విముక్తి కల్పించింది.

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# ఎవరిని బుక్ చేస్తారు కవితాజీ?

జీవితమంతా తెలంగాణ రాష్ట్రసాధనకోసం తపించి చివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని చూడకుండానే 2011లో మరణించిన జయశంకర్ సార్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎలా ఉద్యమించాలో చెప్పారు. అంతేగాని పొరుగు రాష్ట్రంలోని మరో నాయకుడు రెడ్ బుక్ మెయింటైన్ చేయడాన్ని కాపీ కొట్టి పింక్ బుక్ మెయింటైన్ చేయమని కల్వకుంట్ల కవితకుగానీ, తెలంగాణ ఉద్యమకారులు ఎవరికీగాని కచ్చితంగా చెప్పలేదు. పొరుగు రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరిచినట్టు రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత మేం కూడా అదే పని చేస్తాం అని అందరూ అర్థం చేసుకునే విధంగా కవిత మాట్లాడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత రాష్ట్ర సమితికి సంబంధించిన కార్యకర్తల మీద గాని, నాయకుల మీద గాని ఏవైనా తప్పుడు కేసులు బనాయించినట్టయితే వాటికి వ్యతిరేకంగా కవితగాని, ఆ పార్టీ నాయకులుగానీ ఉద్యమం చేయడంలో న్యాయం ఉంది. ఆ విషయంలో వారికి పూర్తి స్వేచ్ఛ ఉన్నది. ఈ బుక్కుల జోలికి పోకుండా ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, నాయకుల మీద అక్రమంగా కేసులు పెడితే, వారిని అనవసరంగా వేధిస్తే ఊరుకోబోము, మేం మళ్లీ అధికారంలోకి వస్తే వాటిని సరిచేస్తామని చెప్పుకోవాలి కానీ బుక్కులు చూపించి బెదిరించే ధోరణి మంచిది కాదు. రాజకీయాల్లో కవితకు జయశంకర్ సార్ ఆదర్శం కావాలి, లోకేష్ కాకూడదు. జీవితమంతా తెలంగాణ రాష్ట్రసాధనకోసం తపించి చివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని చూడకుండానే 2011లో మరణించిన జయ శంకర్ సార్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎలా ఉద్యమించాలో చెప్పారు. అంతేగాని పొరుగు రాష్ట్రంలోని మరో నాయకుడు రెడ్ బుక్ మెయింటైన్ చేయడాన్ని కాపీ కొట్టి పింక్ బుక్ మెయింటైన్ చేయమని చెప్పి కల్వకుంట్ల కవితకుగానీ, తెలంగాణ ఉద్యమకారులు ఎవరికీగాని కచ్చితంగా చెప్పలేదు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రసాధన కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ ప్రజలకు ఏం నేర్పించారు? పింక్ బుక్ మెయింటైన్ చేయమని చెప్పారా? తెలంగాణ జాగృతి నాయకురాలు, శాసనమండలి సభ్యురాలు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు కుమార్తె కల్వకుంట్ల కవిత మొన్న జనగామ పర్యటనలో పత్రికలవారితో మాట్లాడుతూ ఉద్యమం ఎలా చేయాలో, లెక్కలు ఎలా రాసుకోవాలో జయశంకర్ సార్ మాకు నేర్పించారు అన్నారు. జీవితమంతా తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తపించి చివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని చూడకుండానే 2011లో మరణించిన జయశంకర్ సార్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎలా ఉద్యమించాలో చెప్పారు. అంతేగాని పొరుగు రాష్ట్రంలోని మరో నాయకుడు రెడ్ బుక్ మెయింటైన్ చేయడాన్ని కాపీ కొట్టి పింక్ బుక్ మెయింటైన్ చేయమని చెప్పి కల్వకుంట్ల కవితకు గానీ, తెలంగాణ ఉద్యమకారులు ఎవరికీగాని కచ్చితంగా చెప్పలేదు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షంలో ఉండగా అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ పాదయాత్ర జరిపిన సందర్భంగా ఈ రెడ్ బుక్ అనే ప్రస్తావన తీసుకొచ్చారు. తాను ఒక రెడ్ బుక్ మెయింటైన్ చేస్తున్నానని, తన పార్టీ కార్యకర్తలను, నాయకులను వేధిస్తున్న ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకుల పేర్లన్నీ అందులో రాసుకుంటున్నానని తాము అధికారంలోకి రాగానే వారందరి పని పడతానని ఆయన బహిరంగంగానే ప్రకటించేవారు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత తండ్రి ముఖ్యమంత్రి కాగానే లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడం మొదలుపెట్టారు. ఒక ప్రభుత్వ హయాంలో తప్పులు జరిగి ఉంటే, ఎవరి మీదైనా కక్ష సాధింపు కోసం తప్పుడు కేసులు పెట్టి ఉంటే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని సరి చేయడంలో తప్పులేదు. అంటే అధికారంలో ఉన్న వారు చేయాల్సిన పని ఏమిటి? ఎవరిమీదైనా తప్పుడు కేసులు బనాయించి ఉంటే వాటిని ఎత్తివేయడం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డవారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవడం. చేయాల్సింది ఇదయితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నది ఏమిటో చూస్తున్నాం. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడినా అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించవలసిన అవసరం ఉంటుంది. మనం ప్రజాస్వామ్య యుగంలో ఉన్నాం. మనకో రాజ్యాంగం ఉంది. దాని ద్వారా రూపొందించుకున్న చట్టాలు ఉన్నాయి. పాలకులయినా సరే ఆ చట్టాలను అతిక్రమించడానికి వీలు లేదు. అది నేరం అవుతుంది. ఇప్పుడు తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్న కవితగారు కూడా ఒక బుక్కును తెరిచామని చెప్తున్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కళ్ళ సంగతి చెప్తామని కూడా అంటున్నారు. తమ పార్టీ రంగు గులాబీ కాబట్టి పింక్ బుక్ మెయింటైన్ చేస్తున్నానని చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ తెలుగుదేశం అధికారిక రంగు పసుపు, ఆయన ఎందుకో మరి తన పుస్తకానికి ఎర్ర రంగు ఎంచుకున్నారు. రెడ్ బుక్ అనేదానికి చాలా ప్రత్యేకత ఉంది. ఆర్థిక, రాజకీయ అంశాలకు సంబంధించిన ప్రాముఖ్యంగల అధికారిక పుస్తకాలను రెడ్ బుక్స్ అంటుంటారు. ఎరుపు రంగు అట్టవేసిన ఒక ప్రభుత్వ ప్రచురణ అని అర్థం. దీనికి ఇంకొక ఆసక్తికరమైన అర్థం కూడా ఉంది. చైనా విప్లవోద్యమ నాయకుడు మావో జెడాంగ్ కొటేషన్లు, ఫోటోలు గల ఒక పుస్తకాన్ని కూడా అక్కడ చైనాలో రెడ్ బుక్ అని పిలుచుకుంటారు. అయితే ఎరుపు అనగానే కమ్యూనిస్టుల రంగు అని చాలామంది అనుకుంటూ ఉంటారు. ముఖ్యంగా సాంప్రదాయవాదులు భారతదేశంలో ఎరుపు అంటే అది కమ్యూనిస్టుల రంగు, తమకు నిషేధం అని భావిస్తూ ఉంటారు. అయితే హిందూ సాంప్రదాయం ప్రకారం స్త్రీలు నుదుట ధరించే కుంకుమ కూడా ఎరుపు రంగులోనే ఉంటుంది.

# ఉచితాలకు బ్రేక్ పడేనా ?



%ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించేసంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధికోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటి వలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీం కోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఆదేశాలు: యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జులై 2013న సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలను తెలిపింది. 'ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీ చేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించక ముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల సంఘం సూచనలు: సుప్రీం కోర్టు ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8వ భాగంలో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని,

రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరులకోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మేనిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాల వ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటికంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల, హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు

# సేవాలాల్ బంజారాలకు గురువు, దైవం



బంజారాల విశ్వగురు సేవాలాల్ మహారాజ్ భారత్ దేశంలో సుమారు 12 నుంచి 15 కోట్లు, తెలంగాణలో 30 లక్షల బంజారాలు దైవంతో సమానంగా భావించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని దేశంలో, విదేశాలలో ఉండే బంజారా జాతి ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. బంజారా జాతి దిక్సూచి, మార్గదర్శి, ఆధ్యాత్మిక గురువు, తాత్వికవేత్త బంజారా జాతి సాధకబాధలను ముందే పసిగట్టి జాతి ప్రజలను జాగ్రత్త పరిచారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15న 1739 నాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాంజీ నాయక్ తండా గుత్తి, బళ్లారి ప్రాంతంలో తండ్రి భీమా నాయక్, తల్లి ధర్మనిభాయి దంపతులకు జన్మించారు. సేవాలాల్‌కు జగదాంబ మాతకి మధ్య జరిగిన కొన్ని సంభాషణలను బంజారాలు బాగా విశ్వసిస్తారు. అది ఒక చిన్న కథ రూపంలో విందాం. సేవాలాల్ తండ్రి భీమా నాయకు జగదాంబ మాత ప్రత్యక్షమై సేవాలాల్‌ను నాకు అప్పజెప్పమని కోరుతుంది, సేవాలాల్ దాన్ని ఒప్పుకోరు. నేను శాకాహారిని, జగదాంబ మాత మాంసాహారి కనుక నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచుకోలేదని కారాఖండిగా చెప్తారు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌కు ఎన్నో కష్టాలకు గురిచేస్తుంది. అయినా సేవాలాల్ చలించడు. చివరకు తండాలను అమ్మవారు కష్టాలపాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ వల్లనే జరుగుతుందని తండవాళ్లు తండా రాజ్యం నుంచి సేవాలాల్ ను బహిష్కరిస్తారు. తండావాసులు అందరూ అమ్మవారికి మేకలను బలిస్తే శాంతిస్తుందని ఏడుగురు అమ్మవారులకు ఏడుగురు మేకలను బలి చేస్తారు. కానీ సేవాలాల్ దీన్ని ఒప్పుకోడు. ఇది ఒక మూఢ నమ్మకమని భావించి అమాయక మూగజీవులను బలి చేస్తా ఉంటే చూడలేక ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమైతే నేనే బలైపోతానని సేవాలాల్ తండా ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకొని అమ్మవారి కాళ్ళ దగ్గర పడేస్తారు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తాడు. జగదాంబ మాత సేవాలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది. ఇన్నాళ్లు నేను పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు నిజమైన భక్తుడు, సమాజానికి సేవకుడు, ఆయన నాయకత్వంలో బంజారా ప్రజలు ప్రయాణించండి అని జగదాంబ మాత ఆశీర్వదిస్తుంది. అప్పటి నుండి సేవాలాల్ జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకుని బంజారాలకు సేవ చేయడంలో నిమగ్నమైనారు. నిజాం పాలనలో కొన్ని నియంత్రణలు ఉండేవి, అందులో హిందూ సంప్రదాయాలకు విరుద్ధంగా కొన్ని ఆదేశాలు ఉండేవి. గోవధ నియంత్రణ లేకుండా గోవులను వధించడం ఆ పాలనలో ఓ సమస్యగా మారింది. జంగి బంగి భూక్య అనే నాయకులు గోవులను రక్షించడానికి ముందుకు వచ్చారు. వీరు నిజాం ప్రాంతంలోని ఆదివాసీ తెగలకు చెందినవారు. వీరు ధర్మానికి కట్టుబడి, తమ సంప్రదాయాలను కాపాడాలని నిర్ణయించుకున్నారు. కానీ నిజాం పాలకులు గోవుల సంరక్షణకు వ్యతిరేకంగా ఉండటంతో, వీరి ప్రయత్నాలకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితుల్లో జంగి బంగి భూక్య, ఆయన అనుచరులు సేవాలాల్ మహారాజ్‌ను ఆశ్రయించారు. వారు మహారాజ్‌ను కలిసి మా గోవులను రక్షించండి, పాలకుల నుంచి మేము అన్యాయానికి గురవుతున్నాం అని వేడుకున్నారు. సేవాలాల్ మహారాజ్ ధర్మపరిరక్షణకర్త కాబట్టి, ఆయన వారికి సహాయంగా నిలిచారు.

సేవాలాల్ మహారాజ్ ప్రభావం పెరుగుతుండటంతో నిజాం పాలకులకు ఆయనకు వ్యతిరేకంగా కుట్ర పన్నాలనిపించింది. అందుకోసం మహారాజ్‌కు విషం కలిపిన ఆహారం అందించాలని నిర్ణయించారు. అమ్మవారి వరంతో విషం అమృతం అవుతుంది. అయితే సేవాలాల్ మహారాజ్ అమ్మవారి కృపతో రక్షణ పొందారు. ఆయనకు భక్తులు అందించే భోజనంలో విషం కలిపినా, అది ఆయనకు అమృతంగా మారిపోయింది. ఇది చూసి నిజాం పాలకులు ఆశ్చర్యపోయారు. ఈ సంఘటన తర్వాత, నిజాం పాలకులు సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని అంగీకరించి, ఆయనపై మరింత గౌరవం చూపారు.

# బడ్జెట్ సమావేశాల్లో కులగణన, వర్గీకరణకు చట్టబద్ధత

**రాహుల్‌గాంధీతో భేటీ అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి**

**మంత్రివర్గ విస్తరణ, టిపిసిసి కూర్పు**

**ప్రస్తావనకు రాలేదు ఫిరాయింపులపై**

**సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు**

**నడుచుకుంటాం ఇప్పటివరకు దేశంలో**

**మరే రాష్ట్రం కులగణన చేపట్టలేదు**

**కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్**

**ఏర్పాటు చేస్తాం దాని నివేదికకు యథాతథంగా**

**చట్టరూపం కల్పిస్తాం ఢిల్లీలో**

**మీడియాతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్**



ప్రధాని మోడీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదు. కించపరిచేలా మాట్లాడలేదు. కేవలం మోడీ పుట్టుకతోనే బిసి కాదని మాత్రమేఅన్నాను. మోడీ పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బిసిల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు వక్రీకరించారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేయాలిపార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నడుచుకుంటాం. సుప్రీంకోర్టు తీర్పు కన్నా ముందే బిఆర్ఎస్ నేత కెటిఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు ఏ పార్టీలో గెలిచి ఏ పార్టీలో మంత్రులుగా చేరారో చెప్పాలి. నాపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందాలు పొందుతున్నారు.

మన తెలంగాణ/హైదరాబాద్ : బడ్జెట్ స మావేశాలలో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో శనివారం 10జన్‌పథ్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సిఎం రేవంత్ రెడ్డి గంటపాటు భేటీ అయ్యారు. అనంత రం ఆయన అక్కడ మీడియాతో చిట్‌చాట్ చేసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రె డ్డి మాట్లాడుతూ , బడ్జెట్ సమావేశాల్లో ఎ స్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. ఎస్సీ ఉ పకులాల వర్గీకరణపై కమిషన్ అధ్యయ నం చేస్తోందని సిఎం తెలిపారు. కులగణ న, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యం లే దన్నారు. కులగణన అమలుకు కమిటీ లే దా కమిషన్ ఏర్పాటు చేస్తామని, ఆ కమిటీ లేదా కమిషన్ ఇచ్చే నివేదికను చట్టరూపంలోకి తీసుకువస్తామని సిఎం రేవంత్‌రెడ్డి వె ల్లడించారు. ఏకసభ్య కమిషన్ నివేదికను యథాతథంగా అమలు చేస్తామన్నారు. దే శంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదని, తెలంగాణ కులగణన దేశానికే రోడ్‌మ్యాప్ కాబోతుందని సిఎం చెప్పారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీ కూర్పు పై తాను రాహుల్ గాంధీతో చర్చిస్తానన్నది కేవలం మీడియా ఉహాగానం తప్పా అసలు ఆ విషయమే తమ మధ్య ప్రస్తావనకు రాలేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని మోడీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానిని కించపరిచేలా మాట్లాడలేదన్నారు. వ్యక్తిగతంగా కానీ ప్ర ధాని పదవిని కానీ తాను కించపరచలేదని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసారు. కేవలం మోడీ పుట్టుకతోనే బిసి కాదని మాత్రమే అన్నానని, మోడీ పుట్టకతో బీసీ కాదు కాబట్టే బిసిల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నానని సిఎం రేవంత్ పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు వక్రీకరించారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేయాలని సవాల్ విసిరారు.తెలంగాణ లో జరిగన కులగణనపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాజకీయ కోణంలోనే కాదు ప్రజా సంక్షేమం కోణంలోనే కులగణన జరిగిందని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు కావాలనే అబద్దాలను ప్రచారం చేస్తున్నాయని, తమ పాలనలో ఎక్కడా లెక్క తప్ప లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కులగణనకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేస్తామని, ఆ వెంటనే పార్లమెంట్ కు పంపిస్తామని పేర్కొన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు

పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో సు ప్రీంకోర్టు ఎలా తీర్పు ఇస్తుందో చూడాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు కన్నా ముందే బిఆర్ఎస్ నేత కెటిఆర్ ఏదే దో మాట్లాడుతున్నారని విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు ఏ పార్టీలో గెలిచి ఏ పార్టీలో మంత్రులుగా చేరారో చెప్పాలని ప్రశ్నించారు. తనపై అబద్దపు ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందాలు పొందుతున్నారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాకు రాహుల్ గాంధీతో ఎలాంటి గ్యాప్ లేదు

'నేను కొందరికి నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు. నన్ను కొందరు అంగీకరించక పోవచ్చు, కానీ, నా పని నేను సక్రమంగా చేస్తున్నాను' అనని సిఎం రేవంత్‌రెడ్డి అన్నా రు. తనను ఎవరూ ప్రశ్నించే పరిస్థితిని తెచ్చుకోనన్నా రు. కాంగ్రెస్ తరఫున రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చింది తాను అని, ఆ హామీలను అమలు చేయకపోతే అడిగేది కూడా తననేని ఆయన తెలిపారు. కేబినేట్ విస్తరణ తన ఒక్కడి నిర్ణయం కాదనీ, తన గురించి ఎవరు ఏమనుకున్నా..? ఎలాంటి విమర్శలు చేసినా తాను పట్టించుకోనని ఆయన పేర్కొన్నారు. పిసిసి కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనం దం కోసం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి మండి పడ్డారు. అలాగే రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి గ్యాప్ లేదని సిఎం స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతో భేటీ, మీడియాతో ఇష్టాగోష్ఠి ముగిసిన అనంతరం సిఎం హైదరాబాద్ బయలుదేరారు.

రాహుల్ గాంధీతో సిఎం రేవంత్ భేటీ

ఢిల్లీ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలను రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి వివరించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు రాహుల్‌తో సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒక బహిరంగ సభకు హాజరుకావాలని కావాలని సిఎం రాహుల్‌ను కోరారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గురించి రాహుల్‌గాంధీకి సిఎం రేవంత్ వివరించారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ గడువు పెంచినట్లు రాహుల్‌తో సిఎం తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో చట్టం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు రాహుల్‌తో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక

ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు వస్తోంది. అయితే ఈ విషయంలో ఎలాంటి అడుగులు పడటం లేదు. రాహుల్ గాంధీతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయిన సందర్భంలో కూడా తమ మధ్య మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించడంతో, బహు శా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక అన్ని సమీకరణాలు బేరీజు వేసుకున్నాకే మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# శరవేగంగా ప్రాజెక్టుల పూర్తి

**పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే**

**అదనంగా 30లక్షల ఎకరాలకు**

**సాగు నీరు పనుల్లో అలసత్వాన్ని**

**నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**

**నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్ : పనులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్ లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల మంత్రుల సదస్సుతో పాటు ఉమ్మడి న ల్గొండజిల్లాకు చెందిన ఎస్ఎల్‌బిసి, డిండి, పాల మూరు- రంగారెడ్డి తదితర ఎత్తిపోతల పథకాల పురోగతి పై శనివారం జలసౌధ లో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ, గత ప్రభుత్వం అధికంగా ఖర్చు చేసినా ప రిమిత ఫలితాలనే సాధించిందని మంత్రి గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం ద్వారా అదనం గా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లో నిర్వహించనున్న జాతీయ సదస్సు రాష్ట్రాల నీ టి పారుదల మంత్రులను, కేంద్ర ప్రభుత్వ విధానకర్తలను, నీటి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందన్నారు.ఈ సదస్సులో నీటి పాలనను బలోపేతం చేయడం,నీటి నిల్వలను మెరుగుపరచడం, నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచడం వంటి ముఖ్య అంశాలపై చర్చలు జరుగనున్నాయని మంత్రి వివరించారు. ఈ సదస్సులో తెలంగాణలో నీటి పారుదల రంగంలో తీసుకున్న సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, ఆధునిక నీటి నిర్వహణ విధానాలను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. రాజస్థాన్ లో జరగనున్న జాతీయ స్థాయి నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో రాష్ట్రం నీటిపారుదల రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు,డిజిటల్ మానిటరింగ్ తో పాటు ఆధునిక నీటి నిర్వహణ పై అనుసరిస్తున్న విధానాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. అలాగే మైక్రో ఇరిగేషన్ అమలు తీరుపై జాతీయ స్థాయిలో గణాంకాలతో ప్రదర్శించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించలన్నారు.ప్రాజెక్ట్ లలో పూడిక తీత ఇతర రాష్ట్రాలకు మార్గదర్శనం అయ్యేలా దిశా-నిర్దేశం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన నీటి పాలన విధానాలు, తక్కువ వ్యయంతో అధిక ఆయకట్టు విస్తరణ, ఇంకా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడం వంటి అంశాలపై ప్రధానంగా ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో గరిష్ట ఆయకట్టును విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక నీటి పారుదల ప్రయోజనాలను అందించగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాల్వ, దిండీ, పాలమూరు-రంగారెడ్డి, దేవాదుల, ఇంకా పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కఠినమైన గడువులు విధించాలని, ఎందుకంటే ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు సాగునీరు అందించడం సులభతరమౌతుందన్నారు. అదే విధంగా, నీటి పారుదల పనుల పర్యవేక్షణను మరింత మెరుగుపరచి, పారదర్శకత, సమర్థత పెంచాల్సిన అవసరం ఉందని, పనుల ఆలస్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ఆనకట్టల సమర్థవంతమైన నిర్వహణ, నదుల అనుసంధానం, భూగర్భజల భద్రత విధానాలు భవిష్యత్తులో నీటి భద్రతను పెంచడంలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రధాన ఆనకట్టల వినియోగంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ తీరును వివరించే సమాచారాన్ని కూడా అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.నీటి వినియోగ సామర్థ్యం పై కూడా మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు మైక్రో-ఇరిగేషన్ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన మైక్రో-ఇరిగేషన్ పద్ధతుల గణాంకాలను సేకరించి, వాటిని జాతీయ సదస్సులో ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అదనంగా, తెలంగాణ ప్రభుత్వం నదుల పరిరక్షణ, వరద మైదానాల నిర్వహణ, అవక్షేపణ నియంత్రణలో తీసుకుంటున్న చర్యలను రాజస్తాన్‌లో జరిగే జాతీయ వేదికపై వివరించాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రం చేపడుతున్న పూడిక తీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా పనులు జరగాలని మంత్రి ఆదేశించారు. అక్కడ జరిగే ప్రదర్శనలో రాష్ట్ర గణాంకాలతో, దృశ్యరూపాలతో, విజయవంతమైన కేస్ స్టడీలతో రూపొందించాలని ఆదేశించారు. కేంద్ర సహాయం, నిధుల పెంపుదలకు, రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులకు మరింత సహకారం పొందేందుకు ఈ సమావేశం కీలకంగా మారనుందని మంత్రి అన్నారు.

# భారతదేశాన్ని భయభ్రాంతులకు గురిచేసే కుట్ర..

## లాహోర్ నుండి జరిగిందా?




ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన అల్లర్ల వెనుక పాకిస్తాన్ సంబంధం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. అల్లర్ల వెనుక పాకిస్తాన్ హస్తం ఉందని సూచించే అనేక ఆధారాలను నిఘా సంస్థలు దర్యాప్తులో గుర్తించాయి. అల్లర్లలో పాల్గొన్న నిందితుల్లో ఒకరికి పాకిస్తాన్ జైలులో ఉన్న నిందితుడు మహ్మద్ ఉస్మాన్‌తో పరిచయం ఉందని విచారణలో తేలింది.

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఇటీవల జరిగిన అల్లర్ల వెనుక పాకిస్తాన్ సంబంధం బయటపడింది. అల్లర్లలో పాల్గొన్న పరారీలో ఉన్న చాలా మంది నిందితులు పాకిస్తాన్ జైలులో ఉన్న నిందితుడు మహ్మద్ ఉస్మాన్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. దర్యాప్తులో ఇదే విషయం వెల్లడైంది. ఉస్మాన్ సంభాల్ లోని దీపా సారాయ్ నివాసి. ప్రస్తుతం అతను పాకిస్తాన్‌లోని లాహోర్ జైలులో ఉన్నాడు. దర్యాప్తు సంస్థల ప్రకారం, మహ్మద్ ఉస్మాన్ %ూ×ూ% చీఫ్ మౌలానా అసిమ్ ఉమర్‌తో సంప్రదింపులు జరిపాడు. 2019లో, మౌలానా అసిమ్ ఉమర్‌ను ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికన్ సైనికులు హతమార్చారు.

హింసాకాండను లోతుగా పరిశీలించడానికి ప్రయత్నిస్తున్న దర్యాప్తు సంస్థలు, భారతదేశం నుండి పారిపోయిన తర్వాత, ఉస్మాన్ %ూ×ూ%లో చేరాడు. ఆ తర్వాత సంభాల్‌లోని యువకులతో సంప్రదింపులు జరుపుతున్నాడని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. 2024 సంవత్సరంలో, ఉస్మాన్ పాకిస్తాన్‌లో ఒక కేసులో పట్టుబడ్డాడు. అప్పటి నుండి అతను లాహోర్ జైలులో ఉన్నాడు. పరారీలో ఉన్నా.. అల్లర్లకు ఫోన్ ద్వారా ప్లాన్ చేసినట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈమేరకు పాకిస్తాన్ భారతదేశానికి సమాచారం అందించింది.సాంభాల్‌లోని దీపా సారాయ్ ప్రాంతం నుండి చాలా మంది తప్పిపోయినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వీరిలో చాలా మందికి ఉగ్రవాద సంస్థ అల్ ఖైదా ఇండియన్ సబ్-ఇన్‌స్పెక్టర్‌తో సంబంధాలు ఉన్నట్లు దేశ నిఘా సంస్థలు తెలిపాయి. మొహమ్మద్ ఉస్మాన్ ధృవీకరణ కోసం పాకిస్తాన్ ప్రభుత్వం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖకు పత్రాలను పంపింది.

పాకిస్తాన్‌లో మొహమ్మద్ ఉస్మాన్ అరెస్టుకు సంబంధించిన పత్రాలను విదేశాంగ మంత్రిత్వ శాఖ జనవరి 25, 2025న సంభాల్ పోలీసులకు పంపింది. ఈ విషయంలో సంభాల్ పోలీసులు ఇప్పుడు ఒక నివేదికను సిద్ధం చేస్తున్నారు. పాకిస్తాన్‌లోని సంభాల్‌లోని ప్రజల గురించి మొహమ్మద్ ఉస్మాన్ ఇచ్చిన సూచనలో, సంభాల్ మాజీ ఎంపీ సఫీ ఉర్ రెహమాన్ పేరు కూడా ఉండటం విశేషం. సంభాల్‌కు చెందిన దీపా సారాయ్‌కు చెందిన చాలా మంది వాంటెడ్ ఉగ్రవాదులు ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నారు. భారతదేశం వారిని వాంటెడ్ లిస్టులో ఉంచుతోంది. సంభాల్ హింసలో పాల్గొన్న వ్యక్తులను పట్టుకోవడానికి సంభాల్ పోలీసులు పోస్టర్లను విడుదల చేశారు. నిందితులకు సంబంధించిన సమాచారాన్ని వీలైనంత త్వరగా పొందేందుకు వీలుగా జారీ చేసిన పోస్టుల హోర్డింగ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. హింసకు సంబంధించిన ప్రతి వీడియోలోనూ అనుమానాస్పదంగా ఉందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వీడియోలో, ఆ వ్యక్తులను గుర్తించి, వారి పోస్టర్లను విడుదల చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది పరారీలో ఉన్నారని చెబుతున్నారు.

దిలావుంటే, గత వారం, సంభాల్ హింసపై తప్పుదారి పట్టించే వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి పేరు మోమిన్ అని, అతను హర్యానాలోని నుహ్ నివాసిగా గుర్తించారు. జామా మసీదు వద్ద జరిగిన విధ్వంసానికి సంబంధించిన నకిలీ వీడియోను మోమిన్ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు. ఇప్పటివరకు, హింసకు సంబంధించి నలుగురు మహిళ

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.



**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖు% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ో౦% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు



ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# నిలిచి గెలిచిన మన భాష



'కొందరికి తెనుగు గణంబుగా, కొందరికి సంస్కృతంబుగా, నేనందరి మెప్పింతు కృత్యులనయ్యె యెడలన్..' – పోతన

నిలిచి గెలిచిన మన భాషపుస్తకాల్లోకి పనికి రాదన్నరు. నోరు తిరగడం లేదని మూతి తిప్పింద్రు. కటిక వధ చేసినా కిక్కురమననివ్వలె. పల్లికిలించి పరాచికమాండింద్రు. బఫూన్ గాళ్లతో పలికిస్తూ భరించమన్నరు. అంటరానిదిగా చేసి అణిగుండమన్నరు.'ఆనిక్కాయ' అంటూ ఎగతాళి చేస్తే ఉడుక్కున్న వైచిత్రి. సొంత గడ్డపైనే పరాయిదంటే సర్దుకున్న దుస్థితి. ఇప్పుడు తలుగు తెంచుకున్న తెగువతనం ఇది. అసలుసిసలు భాషా మాతకే తల్లితనంగా మారింది.మొదటి నుంచి ఉద్యమ పంథానే తెలంగాణది, 'భాషా దోషం'పై కూడా బహువిధాలుగా పోరాడిన చరిత్ర. తల్లి పొత్తిళ్లలో పరాయి బిడ్డగా మారిన దైన్యాన్ని ఎదుర్కొని, బరిగీసి తెగించి సాధించాల్సిన పరిస్థితి తనది. ఒక కడుపుల పుట్టినోళ్లు గుడా ఒక్కలాగుండరనే కనీస నీయతి మర్సి, 'ఆడి పెత్తందార్లు', 'ఇడి యాస'ను బక్కపల్చనిది చేసి బజార్న నిలబెట్టినా భరించింది. 'ఆనిక్కాయ' భాష అని అవమానపరుస్తుంటే అమ్మ కౌగిట్లోనే గొంతు పెకలని బిడ్డగా గమ్మున్నుండాల్సిన పరిస్థితి ఉండగా, 'అమ్మకపు' కొట్లలోని వారి వికృతపు 'సొర'కాయ చెలరేగుతుంటే చూస్తుండిపాయె. ఇద్దరు బిడ్డల్లో స్వతహాగా 'సర్వ చందస్సోదహరణ వ్యాకరణాలున్న' ఐశ్వర్యాన్ని తరలివచ్చిన తెలుగుకు కట్టబెట్టి.., అభిమానం పొందిన బిడ్డను అనాథగా, లిపి కూడా లేని చిలిపిగా అభివర్ణించిన అవమానపు చాయలెన్నో. ముందొచ్చిన చెవులకంటే వెనుకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టుగా ఉమ్మడి పాలనలో ఈ తల్లి యాసను ఈసడించింద్రు.., మాటతీరు వక్రీకరించింద్రు.., పుస్తకాల్లో పొసగనిదని ముద్రేసి..,కార్యాలయాల్లోనైతే కనీసం ప్రవేశమే లేనట్టుగా చిత్రీకరించింద్రు.రుద్దుడును బల్మీటికి భరించిన నా తల్లి భాషకు వందనం. అన్నీ ఉన్నా నిన్ను ఎవరు లేనిదాన్ని చేస్తే తట్టుకున్న ధైర్యానికి అభివందనం. అరువై ఏండ్ల అణచివేతలో ఎన్ని భరించావో.., ఎన్నెన్ని దిగమింగావో. ఒంటినిండా బలమున్నా, ఆసరాలేని అనాథగా రోజులు లెక్కబెట్టి బిక్కుబిక్కున గడిపావ్. కళ్లముందటే 'గమ్మునుండవయ్యా' అని గొంతులు పిసుకుతున్నా భరిస్తూ మూలన నక్కితివి. డబ్బు యావ తప్ప మరేమీ లేని 'తెగబలిసిన గరీబు గాళ్లు' సైన్మాల్లో ఒకటి అర సందర్భాల్లో నీ ప్రయోగం చేస్తే ఎంత మురిస్తివి. గుడ్డిలో మెల్లలా తాకుతున్నారని సంబురపడ్తివి. పుట్టిన నేలపైనే పరాయిగా మారిన బాధను దిగమింగుతూ, ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న 'మూకలను' భరిస్తూ సాగిన సర్వ వ్యవహారీ సలాం నీకు.

తిరిగిన కాలం., వదిలిన మైకం. ఒక్కసారిగా వాళ్లు వీళ్లయ్యారు., వీళ్లు వాళ్లయ్యారు. ఆయన రాకతో యాసకే ప్రాస కూర్చి రాతలు మొదలుపెట్టారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమవేళ నీ యాసే శ్వాసగా, పలుకులే తేనెలుగా మార్చిన రోజులు ప్రపంచానికి కొత్త ఒరవడిని చూపిన దృశ్యాలు. అంతకాలం బిడియపడి మూలన నక్కిన నా తెలంగాణ పదాలన్నీ ఆయన నోటినుంచి మాటలుగా జాలువారుతుంటే శత్రువుల్లో బెరుకు మొదలయ్యే, పేపరోళ్లకు వణుకు షురువయ్యే. తొక్కిపెట్టిన తీరును తుడిచివేసేందుకు పదరాని పాట్లు మొదలువెట్టే. పదకోశాలు తెప్పించుకునే, హెడ్డింగుల్లో నిన్ను చొప్పించి ప్రజల్లోకి చొచ్చేందుకు వాళ్లు యత్నించే. ఒకటికి పదిసార్లు నీ యాసనే ఉచ్ఛరిస్తూ, పదికి వందసార్లు నీ సరళిలోనే సమస్యలను తెలియజేసేసరికి బలిమీటికి 'మనతో కలిసిన తెలుగు' భయకంపితమయ్యే.'బెదిరించిన బరితెగింపు గాళ్లకు ఆయన' నోటి మాటలే సమాధానాలు కాగా, ఇక్కడి రాతలే శిలాశాసనాలయ్యాయి. తెలంగాణ సాహిత్యం ఇంత గొప్పదా అని పలు వేదికలపై ఆయన మునివేళ్లపై చదివిన పద్యాలు, పదాలతో కళ్లన్నీ తెరుచుకున్నాయి. రోజురోజుకు వేడెక్కిస్తున్న ఉద్యమంతో సిరా రంగు మారింది, రాత స్వభావం మార్చుకుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కాగితంపై ముద్రణ మార్చాల్సి వచ్చింది.రాష్ట్రం రావడానికి ముందు విద్యాసంస్థల్లో, పని ప్రదేశాల్లో (ఉద్యోగ స్థలాల్లో), ఆఖరికి ఆలయాల్లో కూడా పలకడానికి చిన్నచూపునకు గురైన పదాలు కేసీఆర్ 'ప్రత్యేక' నినాద రంగప్రవేశంతో తారుమారయ్యాయి. అవతలివారి తీరు మారింది. అధికారిక కార్యక్రమాల్లో, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి సభా, సమావేశాలు, భేటీలు ఏదైతేనేం తెలంగాణ పదాలతో ఆకట్టుకునేలా వివరించిన తీరే నా తెలంగాణ యాస పునర్జన్మకు మూలమైంది. లక్షల్లో హాజరైన జనాలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగాల్లో, కోట్లాదిగా ఉన్న యావత్ తెలుగు జాతికి చేసిన హితబోధలో కేసీఆర్ పదప్రయోగం కట్టిపడేసింది. ఒక్క దెబ్బకు వాళ్లంతా బోనాన్ని నెత్తికెత్తారు., బతుకమ్మను గుమ్మం దాటించారు.నవ్వులాటలో తెలంగాణ యాసను ఇరికించి నిర్లక్ష్యంగా మలిచిన తీరు అవమానకరం. దానికి సైన్మాల్లో మత్తు మందిచ్చి పడుకోబెట్టారు.., అప్పుడప్పుడు అన్నట్టుగా బఫూన్ల తోనో.., ప్రతినాయకుడి నోటితోనే పలికించి కించపరిచారు. 24 ఫ్రేమ్స్‌లో 14 రీళ్ల ఒక్కెత్తయితే, పొడిపొడిగా, యథాలాపనగా వచ్చిపోయే నీ యాస పడిన గోస వర్ణనాతీతం. అదీ నిన్నేదో ఉద్ధరించడానికి కాక నైజాం కలెక్షన్లు కొల్లగొట్టడానికే తప్ప మరోటి కాకపాయె.వెటకారపు మాటలకు, కక్కొచ్చే రోతకు కేరాఫ్‌గా 'ఏంరో.. నేనైతే విలన్‌ను' మంచిచెడు మానం మర్యాద అస్సలు పట్టించుకోనోన్ని..' అనే బాపతు డైలాగులుగా బలవంతపు ప్రయోగాలు. ఇప్పుడు తెలంగాణ కథలతో, భాషతో సినిమాలు రావడం, హిట్లు కొట్టడం.. యావత్ సినీ పరిశ్రమను షేక్ చేస్తున్నాయి. అంతకన్నా ఇంకేం గావాలె.ఏది ఏమైనా జీవి మనుగడకు మూలం భావ వ్యక్తీకరణ. సర్వకాలాల్లో సంబంధాలు సజీవాలుగా నిలిచేది భాషతోనే. మనుగడ కోసం జరిగే ప్రకృతి పోరాటంలో ప్రతి ప్రాణిది ఓ ప్రత్యేక శైలి. హావభావాలు వ్యక్తపర్చుకుంటూ.., కష్టసుఖాలు పంచుకుంటూ సాగడానికి ప్రతి ప్రాణికి ఓ భాష ఉంటుంది. మాటలు రాని జీవాలు సైగలతో సాగుతుంటే.., మాట్లాడే ఒకే ఒక ప్రాణి మనిషి మాటలతో వారధులను నిర్మించుకుంటాడు. ఎక్కడి భాష అక్కడిదే., ఎవరి ఒరవడి వారిదే. గెలిచి నిలిచిన తెలంగాణ యాసది అపార చరిత్ర. అమోఘ భవిత. ఘనకీర్తి ఎవరిదైనా కొలవాల్సిందే. అదే నేడు తెలంగాణలో అపార పారవశ్యంతో మెరుస్తూ, మురుస్తున్న నా తల్లి తెలంగాణ భాష. ముచ్చటగొలిపే పదప్రయోగంలో మైమరచిపోతూ పునీతమవుతున్న యాస. నిన్ను రాస్తే ఎంత హాయో.., నీ పలుకు వింటే ఎంత పారవశ్యమో. పాల కుండకు పట్టిన గేగు భాష.. ఉయ్యాల ఆటలో హుంకారపు శబ్దం తనంటా


# కోయిల గళం



– కాకి బలగం కోటి గళాల కలాపాలు భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు అధికారమధిష్టించే ఆరాటంలో జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం 'నాకోసం కాదు – మీకోసం'

కోయిల గళం – కాకి బలగం
కోటి గళాల కలాపాలు
భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు
అధికారమధిష్టించే ఆరాటంలో
జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు
దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం
నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం
'నాకోసం కాదు ––మీకోసం'
ఎన్నికల్లోనే స్ఫురించిన జీవన వేదం
సంక్షేమ జపమాల ధరించే రాజకీయం
ఒళ్లంతా పాకిన అధికార లాలసత ఈనాడు
తామసం కమ్ముకున్న మనోదౌర్భల్యం
సత్యాలను పాతరేసే చిత్రహింసలు
రాజ్యకాంక్ష రావణ కాష్టానికి రహదారి
అదే నేడు రాజ్యాధికార కౌటిల్యం
అగ్గిలా అలముకొన్న రాజకీయ మాలిన్యం
కటిక చీకట్లో పలవరించే దీన జనాలు
సిద్ధాంత కలిమి ఉద్ధరించని భావి జీవితాలు
దూరదృష్టి కరువైన దశాబ్దాల రాజ్యాధికారం
ఎన్నికలు ఓటరు విజ్ఞతకు విషమ పరీక్షా సమయం
దుష్ప్రచారాన్ని ఛేదించే బ్రహ్మాస్త్రం
లక్షల ఎకరాల ధాన్యాగారాల వరప్రదాయిని
'కాళేశ్వరం' కాలకూట విషమా?
సమగ్ర ప్రజాసంక్షేమం
కబోదుల కళ్ళకు కనుమరుగైందా?
గోబెల్స్‌ను తలదన్నే అభూత కల్పనలు
కాలాతీతంగా నిలిచే నవ్య ఆలోచనాధారలు
కోటిదివ్వెల్ని వెలిగించే క్రాంతిరేఖలు
కాకి బలగం పేల్చే మారణాస్త్రం
అది కోకిలగళం సంధించే దివ్యాస్త్రంచే నిస్త్రాణం.

# మానసిక సంపూర్ణత్వానికి కళ




మానసిక సంపూర్ణత్వానికి కళ 'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మొండ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.
'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు .
మొండ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.జీవిత ప్రత్యామ్నాయంగా కళ, మనిషి చుట్టూ ఉన్న ప్రపంచంతో ఒక సమతుల్యతను ఏర్పరుస్తుందనే భావన కళ స్వభావాన్ని, దా ని అవశ్యకతను రేఖామాత్రంగా సూచిస్తోంది.
ఈ భావన గతంలో కళ ఎంత అవశ్యకమో, నేటికీ అంతే అవసరమ ని నొక్కి చెబుతోంది. కళ మనిషికీ, జ గత్తుకూ మధ్యగల అనుబంధాన్ని వ్య క్తీకరిస్తుంది. మనిషి ఆంతరంగిక అవసరాలను కళ సంతృప్తి పరుస్తోంది .చాలామంది పుస్తకాలను చదువుతారు, సంగీతాన్ని ఆనందిస్తారు, సా హిత్యాన్ని ఆస్వాదిస్తారు. వారు మానసిక ప్రశాంతతను, వినోదాన్ని ఇలా కళను అనుభవించడం ద్వారా పొందుతారు. సాహిత్యాన్ని చదివే సమయంలో ఎందుకు వారు ఆ సాహిత్యంలోని పాత్రలతో తా దాత్మ్యం చెందుతారు?
ఆ పాత్రల సమస్యలకు, సవాళ్లకు ఎందుకు స్పందిస్తారు? ఆ సాహిత్యంలోని జీవితం వాస్తవం కానప్పటికీ, ఆ కల్పనను గాఢమైన యధార్థంలా ఎందుకు అనుభూతి చెందుతారు ? ఇందులో ఎలాంటి విచిత్రమైన వినోదం, ఆనం దం దాగి ఉంది? అంటే ఒక వేళ మనం మన జీవితం నుంచి ఆ కాల్పనిక ప్రపంచంలోకి వెళ్ళి మనలను మనం మర్చిపోతాం అని సమాధానం చెప్పవచ్చు.
అప్పుడు ఎందుకు మన జీవితం మనకు సరిపోవడం లేదనే ప్రశ్న వస్తుంది. ఇతర కాల్పనిక పాత్రలను చిత్రీకరింపబడిన జీవితాన్ని చదువటం వల్ల మన జీవితంలోని పరిమితులను, అసంతృప్తిని ఎలా పోగొట్టుకుంటున్నాము అనే ప్రశ్న కూడా వస్తుంది.ఇందుకు సమాధానంగా మనిషి తన జీవిత పరిమితులను అధిగమించి ఓ సంపూర్ణత్వం పొందేందుకు, సాహిత్యాన్ని సాధనంగా ఉపయోగిస్తున్నాడు అని చెప్పవచ్చు.
అతను తన జీవిత పరిమితులను, బలహీనతలను అధిగమించి, తనను తాను మరింత బలవత్తరం చేసుకునేందుకు సాహిత్యం ఉత్తేజం కలిగిస్తుందని చెప్పవచ్చు.తాను ఇతరులతో, వారి జీవితాలతో తాదాత్మ్యం చెంది, తన సొంత వ్యక్తిగత సమస్యల నుంచి ఊరట పొందుతాడు.తాను వ్యక్తిగా చే యలేనివి, సాహిత్యంలోని పాత్రల నుంచి స్వీకరించి, ప్రేరణ పొంది సం తృప్తి చెందుతాడు. తాను తన ఏకాకిత నం నుంచి, సమాజ సమూహంతో మ మేకం చెందడం ద్వారా, సంపూర్ణత్వా న్ని పొందుతాడు. తాను ఇతరులతో కలిసి ఉండాలనే సామాజిక వాంఛ నుంచి ఇలా సాహిత్యం నుంచి, జీవితంతో అనుబంధం ఏర్పరుచుకోవడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు.
కళ వ్యక్తిని అతని జీవితం నుంచి తా త్కాలికంగా వేరుపరిచి, ఒకరకమైన మాంత్రిక స్థితిని సృష్టిస్తుంది. వ్యక్తి తన నుండి తాను వేరుపడి, ఆ కాల్పనిక ప్రపంచంతో తాదాత్మ్యం చెందడం ద్వారా, తిరిగి తన శక్తిని పుంజుకుంటాడు. ఆ స్థితి తాత్కాలికమే అయినప్పటికీ అది అతనికి ఎంతో ఆనందం కలిగిస్తుంది. కళను మనిషి వ్యక్తిగతంగా ఆస్వాదించినా, అందులో విశ్వజనీనమైన అనుభూతిని పొందుతాడు.
అలా కళ మనిషిని తన పరిమితులను అధిగమించి, ఒక సంపూర్ణత్వం పొందేలా దోహద పడుతుంది. మనిషిని సమాజంతో ఐక్య పరుస్తుంది. తనకు ప్రపంచానికి మధ్య ఓ నిరంతర సమతుల్యత సాధించేందుకు ప్రేరేపిస్తుంది. అందువల్లే మనిషి కళ నుంచి ఆనందం పొందుతాడు. కళలను ఆస్వాదిస్తాడు, కళ మనిషికి అన్ని కాలాల్లో నూ అవసరం. కళ మనిషిని మనీషిగా మలుస్తుంది.

# కనబడుట లేదు !



కళ్ళున్నా.. చూపులేదు
బహిరంగంగా
చూడడం మానేశాక
అంతర్గత అల్లకల్లోలం
మరెప్పుడు చూస్తానో !
అక్కడన్ని కిరాతకంగా
కుతికె పిసికి చంపిన
మరణాలే అగుపిస్తాయి!
అచ్చం మేకపిల్లను హలాల్ చేసినట్లు
జీవగంజి ఆశ చూపి
జీవం తీసుకున్న క్షణాలెన్నో..!
కంచంలోకి మెతుకులు
రావాలంటే
కాసిన్ని కుట్రలు నేర్వాలని
పూటకో పాటందుకున్న రోజులెన్నో..!
నిజమే వేశ్య వేషమేసినా
వ్యవస్థలెన్నో..!
దొంగ కొడుకుల రాజ్యాన
మూగబోయిన నన్ను..
సందులో దాచిన..
చిన్నప్పటి పలక చీదరించుకొని
చెంప ఛెళ్లుమనిన సందర్భాలెన్నో !
నేరం నాదే..
నేరస్థుడే కనపడటం లేదు
లెక్కతేలని కత్తిపోట్లతో
కొన ఊపిరితో తప్పిపోయిన నేను
నాకు కనపడుట లేదు

# ఇది నిజం!!



బాలల దినోత్సవం రోజునా..
చిన్నారుల హననం
జరుగుతూనే వుంది!
నవ్వులు చిందాల్సిన ముఖాలలో..
పసిమిదేరిన పాదాలలో..
మృత్యువు ఎగురుతూనే ఉంది!
పచ్చి మాంసంలో మురికి
తెగిపడుతున్న మాంసఖండాలే
ఎక్కడ చూసినా..!
పాలుగారే.. పెదవుల నుంచి రక్తం..
ఏరులై పారుతోంది!
అడుగడుగునా.. ఇది నిజం..!
ఆసుపత్రుల్లోనే మృత్యు కౌగిలి
చేరుతున్న నవజాత
శిశువులు
యుద్ధోన్మాదానికి బలైన
వేలాది చిన్నారులు..
తల్లిదండ్రులు ఎందుకు..
విగతజీవులయ్యారో తెలియక..!
తామెందుకు క్షతగాత్రులయ్యామో అర్థంకాక..!
ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారులు!!
ఖచ్చితంగా.. ఇది నిజం!
మతోన్మాదం, జాత్యహంకారం
అనే విష బీజాలు.. బీభత్సంగా..
కరాళ నృత్యం చేస్తున్నాయి!
రాబందుల రెక్కల చప్పుడు
ఉన్మాదుల పద ఘట్టనలు
అశక్తుల మృత్యుకీలల భగభగలు
ప్రపంచానికిదొక గుణపాఠం!!
ఒక్కటి మాత్రం నిజం..!
ఈ చరిత్ర ఇక్కడితో ముగిసిపోదు..
మానవత్వం యొక్క జ్వాల రగిలించడానికి..
అభ్యుదయ శక్తులను కదిలించడానికి..
నిజంగానే ఇదొక హెచ్చరిక!!
సోదరభావపు చిన్నకీలు
పెరుగుతూనే ఉంటుంది!
శాంతి కపోతం తన రెక్కలు విప్పుతూనే వుంటుంది!
ఇది నిజం.. కచ్చితంగా ఇదే నిజం!!

# ఈ స్కోర్ బాగుంటే క్షణాల్లో బ్యాంకు రుణం..
# ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకం




సాధారణంగా ఏ అవసరం వచ్చినా రుణం కోసం బ్యాంకులను ఆశ్రయిస్తాం. రుణం కోసం అందజేసే దరఖాస్తుతో అవసరమైన పత్రాలు అందజేస్తాం. మన ఆదాయం, అర్హతను పరిగణనలోకి తీసుకుని రుణం ఇస్తాయని భావిస్తాం. అయితే బ్యాంకులు మన దరఖాస్తుతో పాటు క్రెడిట్ స్కోర్ ను ముందుగా పరిశీలిస్తాయి. అది బాగుంటేనే రుణం ఇవ్వడానికి ఆసక్తి చూపుతాయి.నేడు అనేక సందర్భాల్లో క్రెడిట్ స్కోర్, క్రెడిట్ రిపోర్టు అనే మాటలు వింటున్నాం. ఈ రెండు జీవితంలో అత్యంత కీలకంగా మారాయి. ఇవి ఒకటి కానప్పటికీ, ఒకదానిపై మరొకటి ఆధార పడి ఉంటాయి. క్రెడిట్ రిపోర్టు బాగుంటేనే క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. తద్వారా రుణాలు తొందరంగా మంజూరవుతాయి. అలాగే తక్కువ వడ్డీకి పొందే అవకాశం ఉంటుంది.

క్రెడిట్ స్కోర్ అనేది 300 నుంచి 900 మధ్య ఉండే మూడు అంకెల సంఖ్య. ఇది మీ ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. గతంలో మీరు నిర్వహించిన ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగా స్కోర్ పెరుగుతుంది. బిల్లులు, రుణ వాయిదాలు, క్రెడిట్ కార్డుల చెల్లింపులు, ఇతర ఆర్థిక వ్యవహారాలు నిర్వహించిన తీరుకు అద్దం పడుతుంది. ఈ స్కోర్‌ను ఆధారంగా చేసుకునే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. క్రెడిట్ స్కోర్ 750 కన్నా ఎక్కువ ఉంటే మీరు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా భావిస్తాయి. దాని ద్వారా తక్కువ వడ్డీకి, తక్కువ సమయంలో రుణాలు మంజూరు చేస్తాయి.క్రెడిట్ రిపోర్టు (నివేదిక) అంటే మీ ఆర్థిక ప్రవర్తనకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలిపే రిపోర్టు. దీని ఆధారంగా చేసుకుని క్రెడిట్ స్కోరును లెక్కిస్తారు. దీన్ని సిబిల్, ఎక్స్పీరియన్, ఈక్విఫ్యాక్స్, గ్రిఫ్ హైమార్క్ వంటి క్రెడిట్ బ్యూరోలు తయారు చేస్తాయి. దీనిలో మీ పేరు, పాన్ నంబర్, ఆధార్ వివరాలు, పుట్టిన రోజు తేదీ తదితర వ్యక్తిగత సమాచారంతో పాటు మీ క్రెడిట్ కార్డులు, రుణాలు, రీపేమెంట్ చరిత్ర వివరాలు నమోదు చేస్తారు. గతంలో ఏవైనా దివాలా తీశారా అనే వివరాలతో పాటు కోర్టు తీర్పులకు కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గతంలో మీ క్రెడిట్ ను తనిఖీ చేసిన సంస్థల వివరాలు కూడా పొందుపర్చుతారు.చెల్లింపుల చరిత్రే ఈ స్కోర్ పెరగడానికి కీలకంగా ఉంటుంది. ఆలస్యంగా చెల్లించినా, డీఫాల్ట్ లు ఉన్నా స్కోర్ గణనీయంగా తగ్గిపోతుంది. మీ క్రెడిట్ నివేదికకు ప్రతికూలంగా మారతాయి. కాబట్టి బిల్లులను సకాలంలో చెల్లించాలి.క్రెడిట్ కార్డు పరిమితిలో 30 శాతానికి మించి వినియోగించకూడదు. ఆ పరిమితి దాటితే మీరు ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారని భావిస్తారు. అది క్రెడిట్ స్కోర్ ను తగ్గిస్తుంది.

తరచూ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా, క్రెడిట్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నా మీ స్కోర్ దెబ్బతింటుంది.

ప్రతి ఒక్కరూ తమ క్రెడిట్ నివేదికను క్రమానుగతంగా తనిఖీ చేసుకోవాలి. కొన్ని రుణాలు పొరపాటును మీ ఖాతాకు యాడ్ అయ్యి ఉండవచ్చు. వాటిని గుర్తిస్తే వెంటనే బ్యాంకు లకు సమాచారం ఇవ్వండి.

పాత బకాయిలను చెల్లించడం, డిఫాల్ట్ లను నివారించడం వల్ల స్కోర్ పెరుగుతుంది. అలాగే మీరు రుణాలను చెల్లించడంలో బాధ్యతగా వ్యవహరిస్తారని క్రెడిట్ నివేదిక చెబుతుంది.

పాత ఖాతాలు మీ క్రెడిట్ చరిత్రను పెంచడానికి దోహదపడతాయి. వాటిని మూసివేస్తే మీ ఖాతా సగటు వయసు తగ్గిపోతుంది. దీని ద్వారా క్రెడిట్ స్కోర్ పై ప్రతికూల ప్రభావం పడుతుంది.

## వ్యాపారం

# మీకు ఈ విషయం తెలుసా? బంగారం అమ్మేటప్పుడు ధర ఎందుకు తగ్గుతుంది?



మనం బంగారం కొనుగోలు చేసినప్పుడల్లా బంగారం క్యారెట్ ధరతో పాటు అనేక ఇతర ఛార్జీలు చెల్లిస్తాము. అందుకే మీరు 10 గ్రాముల బంగారం కొనుగోలు చేస్తే, మొత్తం బిల్లు వచ్చేసరికి అసలు ధర కంటే ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వెళ్లినప్పుడు కొనుగోలు చేసిన ధర కంటే తక్కువ ధరకే లభిస్తోంది. అటువంటి పరిస్థితిలో స్వర్ణకారుడు బంగారం అమ్మినప్పుడు ఎలా లెక్కిస్తాడు అనే ప్రశ్న తలెత్తుతుంది.బంగారం అసలు ధర తక్కువే కానీ స్వర్ణకారుడు మేకింగ్ చార్జీ పేరుతో భారీ మొత్తంలో వసూలు చేస్తాడు. మేకింగ్ చార్జీల ద్వారానే స్వర్ణకారుడు డబ్బు సంపాదిస్తాడని నిపుణులు కూడా చెబుతున్నారు. మీరు బంగారం కొనడానికి లేదా విక్రయించడానికి వెళ్ళినప్పుడు, మీరు మేకింగ్ ఛార్జీపై శ్రద్ధ వహించాలి.ఏదైనా ఆభరణాన్ని తయారు చేయాలంటే చేతివృత్తుల వారి శ్రమ అవసరం. ఇది కాకుండా, ఆభరణాలను సరిగ్గా డిజైన్ చేయడంలో అనేక రకాల రాళ్లను కూడా ఉపయోగిస్తారు. వీటన్నింటి తర్వాత మాత్రమే బంగారు ఆభరణాలు సిద్ధంగా ఉన్నాయి. బంగారు ఆభరణాల ఆధారంగా మేకింగ్ చార్జీలు సిద్ధం చేస్తారు. బంగారు ఆభరణాలు ఎంత చక్కగా ఉంటే మేకింగ్ చార్జీ అంత ఎక్కువ. మేకింగ్ ఛార్జీని లెక్కించడానికి స్థిరమైన ఫార్ములా లేదు. ఇది పూర్తిగా స్వర్ణకారులపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా స్వర్ణకారులు ఆభరణాలపై 5 నుండి 24 శాతం మేకింగ్ ఛార్జీ వసూలు చేస్తారు.

బంగారు ఆభరణాలపై రెండు విధాలుగా మేకింగ్ ఛార్జ్ విధిస్తారు.

1. గ్రాము బంగారం ధర బరువుతో గుణిస్తారు.
2. మేకింగ్ ఛార్జ్ బంగారం మొత్తం ధరలో ఒక శాతం.

ఆభరణాల ధర ఎలా లెక్కిస్తారు?

స్వర్ణకారుడు బంగారం ధరను ఎలా ఖరారు చేస్తాడు? మీరు 9 గ్రాముల బంగారు ఉంగరాన్ని కొనుగోలు చేస్తుంటే మార్కెట్‌లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.66,700గా ఉంటే దీనిపై స్వర్ణకారుడు 11 శాతం మేకింగ్ చార్జీ తీసుకుంటాడు. ఇది కాకుండా 3 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు గ్రాము బంగారు ఉంగరం తుది ధర రూ.66,700 కంటే ఎక్కువగా ఉంటుంది.

బంగారం ధర: రూ. 60,030 (గ్రామ్ రూ. 6670 – 9 గ్రాములు)
మేకింగ్ ఛార్జ్: రూ 6,603 (బంగారం ధరపై 11%)
జీఎస్టీ: రూ 1998.99 (మొత్తం ఆభరణాలపై 3%)
హాల్‌మార్క్ ఛార్జ్: రూ. 45
చివరి బిల్లు : దాదాపు రూ. 68,676 ఇప్పుడు మీరు ఈ 9 గ్రాముల బంగారు ఉంగరాన్ని విక్రయించడానికి వెళితే, మేకింగ్ ఛార్జీ కారణంగా దాని ధర ఫైనల్ బిల్లు కంటే తక్కువగా ఉంటుంది.

## క్రీడలు

# భారత్‌దే గెలుపు

### - మహిళల ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్



**భువనేశ్వర్:** స్వదేశం వేదికగా జరుగుతున్న ఎఫ్ఐహెచ్ ప్రొలీగ్‌లో భారత మహిళల హాకీ జట్టు అదిరిపోయే విజయంతో ఆకట్టుకుంది. శనివారం ఆఖరి వరకు హెూరాహెూరీగా సాగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 3–2తో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం సాధించింది.

తమ(9) కంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్న ఇంగ్లండ్(7)ను భార త్ మెరుగ్గా నిలువరించింది. వైష్ణవి ఫాల్కె(6ని), దీపిక(25ని) పెనాల్టీ కార్నర్ గోల్స్ చేయగా, మ్యాచ్ ఆఖరి నిమిషంలో నవనీత్‌కౌర్(59ని) గోల్‌తో భారత్ విజ యం ఖరారైంది. డార్కీ బౌర్నె(12ని), ఫి యోనా క్రాకల్స్(58ని) ఇంగ్లండ్‌కు గోల్స్ అందించారు.

**పురుషుల జట్టుకు పరాజయం**

ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో ఓవైపు అమ్మాయిలు అదరగొడుతుంటే..అబ్బాయిలు పేలవ ప్రదర్శన కనబరిచారు. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 1–3 తేడాతో స్పెయిన్ చేతిలో ఓటమిపాలైంది.

# ముంబైకు ధమ్కీ ఇచ్చిన ఢిల్లీ.. ఆఖరి ఓవర్‌లో ఓటమి పాలైన మాజీ ఛాంపియన్





ముంబై ఇండియన్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ చివరి బంతికి ఉత్కంఠభరితమైన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఎవరు గెలుస్తారో అనే ఉత్కంఠ చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగింది. ఆఖరి బంతికి రెండు పరుగులు అవసరం అయ్యాయి. అయితే అరుంధతి చివరి బంతికి రెండు పరుగులు తీసి మ్యాచ్‌ను తన వైపునకు తిప్పుకుంది. తద్వారా ఢిల్లీ చేతలో మాజీ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కు పరాజయం తప్పలేదు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అందుకు తగ్గట్టుగానే ముంబై ఇండియన్స్‌ను 19.1 ఓవర్లలో 164 పరుగులకే పరిమితం చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 8 వికెట్లు కోల్పోయి చివరి బంతికి అందుకుంది.

**ఆఖరి ఓవర్ లో హైడ్రామా...**

ఢిల్లీ విజయానికి చివరి ఓవర్లో 10 పరుగులు అవసరమయ్యాయి. చివరి ఓవర్‌ను ఎస్ సంజనకు అప్పగించింది ముంబై కెప్టెన్. మొదటి బంతికే నిక్కీ ప్రసాద్ ఫోర్ కొట్టింది. రెండో బంతికి రెండు పరుగులు వచ్చాయి. దీంతో ఢిల్లీ విజయ సమీకరణం 4 బంతుల్లో 4 పరుగులుగా మారిపయింది. ఇక మూడు, నాలుగ బంతులకు ఒక్కొక్క పరుగు రావడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఐదవ బంతికి భారీ షాట్ కొట్టాలనుకున్న ఆశతో నిక్కీ ప్రసాద్ వికెట్ సమర్పించుకుంది. అయితే , అరుంధతి రెడ్డి ఆఖరి బంతికి రెండు పరుగులు చేసి ఢిల్లీని గెలిపించింది.

**ఆఖరి బంతికి ఢిల్లీ విజయం..**

రెండు జట్ల ప్లేయింగ్ XI

ముంబై ఇండియన్స్ ఉమెన్ (ప్లేయింగ్ XI):
%హేలీ మాథ్యూస్, యాస్టికా భాటియా (వికెట్ కీపర్), నాట్ స్కైవర్–బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), అమేలియా కెర్, సజీవ్ సజన, అమన్‌జోత్ కౌర్, జింటిమణి కలిత, సంస్కృతి గుప్తా, షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్.

ఢిల్లీ క్యాపిటల్స్ ఉమెన్ (ప్లేయింగ్ XI):
షఫాలీ వర్మ, మెగ్ లానింగ్ (కెప్టెన్), ఆలిస్ కాప్సే, జెమిమా రోడ్రిగ్స్, అన్నాబెల్లె సదర్లాండ్, నిక్కీ ప్రసాద్, సారా బ్రైస్ (వికెట్ కీపర్), శిఖా పాండే, అరుంధతి రెడ్డి, మిన్ను మణి, రాధా యాదవ్.

# దయాపరుడు

**విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.**



అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో. అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు. "మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.

"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు. "కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది. వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు. తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు. కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగింది భార్య.

అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు.

అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు. "రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు. రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు. చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు. దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు. చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా. అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు. 'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు. అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.

"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.

"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.


ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.

పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.

"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.